నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 19 జూన్ 2023
1

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికూడ

నిరుపేదలకు వరంగా సీఎం సహాయనిధి నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని నడికుడ మండలంలోని రామకృష్ణాపూర్, రాయపర్తి, ముస్త్యాలపల్లి, కంఠాత్మకూర్ పలు గ్రామాలకు చెందిన వ్యాధి బాధితులకు గాను సీఎం సహాయానిధి చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, దళిత బంధు మండల కోఆర్డినేటర్ కర్ణాకర్, గ్రామ సర్పంచ్‌లు పెండ్లి రాజు, బొట్ల సంధ్య రవి, రావుల సరిత రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానుకోట తహసీల్దార్ పై దాడి : పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణ శివారు 551 సర్వేనెంబర్‌లోసర్వే చేయడానికి వెళ్లిన తహసిల్దార్ ఇమ్మానియేల్ పై ఇద్దరు యువకులుదాడి చేశారు.గాయపడిన తహసిల్దార్ మానుకోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తహసిల్దార్ చెప్పిన కథనం ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో సర్వే నెంబర్లు కోర్టు సముదాయాలకు గృహాల కు భూమి కేటాయించారు. ఈ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించడానికి తహసిల్దార్ సిబ్బందితో కలిసి భూమి వద్దకు వెళ్లారు. అయితే ఆ భూమి తమది అని గిరిజన భూములు లాక్కుంటారా అంటూ ఇద్దరి యువకులు ద్విచక్ర వాహనంతో వచ్చి తాసిల్దారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఈ భూమిని కోర్టు సముదాయలకు కేటాయించాలని తాసిల్దార్ చెప్పడంతో తీవ్ర ఆగ్రహించిన యువకులు రాళ్లతో దాడి చేశారు. తహసిల్దార్ రాళ్ల దెబ్బలు తగిలాయి వెంటనే ఆయన తన సిబ్బందితో కలిసి అక్కడ నుంచి వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుడిసెల దండు కదిలింది...



కదం తొక్కిన గుడిసె వాసులు.. ఎర్ర చీర మహిళల కవాతు..
కిలోమీటర్ పొడుగునా ర్యాలీ.. మానుకోటలో ప్రారంభమైన బస్సు యాత్ర
ముఖ్యఅతిథిగా విచ్చేసిన బృందా కారత్ గుడిసెల పోరాటాలకు దిశా నిర్దేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉత్సాహం ఉరకలేసింది.. పిడికిళ్లు బిగిసుకున్నాయి... ఆవేశం కట్టలు తెంచుకుంది.. నినాదాలతో హోరెత్తింది.. ఎరుపు వర్ణం ప్రతిబింబించింది.. మహిళా గొంతులు పిక్కటిల్లాయి... డప్పుల దరువు.. మారు మోగింది... కాలి గజ్జలు చిందు లేశాయి... గుడిసెల దండు కదిలింది.. ఎర్ర చీర మహిళల కవాతు.. ఎర్రజెండా రెపరెపలు... ప్రజాసంఘాల గొంతు నినదించింది.. ఎర్రదండతో మానుకోట ఎరుపెక్కింది... కదిలి వచ్చిన గుడిసె వాసులు... కిక్కిరిసిన వీధులు.. ఎక్కడికక్కడ స్తంభించిన ట్రాఫిక్... సత్తా చూపిన మహిళా లోకం... మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గుడిసె వాసుల మహా ప్రదర్శన బహిరంగ సభ బస్సుయాత్ర ప్రారంభంతో మానుకోట వీధులు ఎరుపెక్కాయి. తెలంగాణ వ్యాప్తంగా పేదలు వేసుకున్న గుడిసెలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని...ఇల్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వ నిర్బంధం వెంటనే ఆపాలని.. ప్రభుత్వ భూముల్లో గృహాలు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని.. ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయాలని... కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు పంచాలని.. ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న పేదలకు హద్దు నిర్ణయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర మానుకోటలో ఆదివారం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య ప్రారంభించారు. ఈ ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరయ్యారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య బస్సు యాత్రకు నాయకత్వం వహించారు. బహిరంగ సభకు బస్సుయాత్ర ప్రారంభోత్సవానికి గుడిసె వాసులు భారీగా తరలివచ్చారు మహిళలు ఎర్ర చీరలు ధరించి కవాతిని నిర్వహించారు పురుషులు ఎర్ర చొక్కాలు టోపీలు ధరించి సభకు హాజరయ్యారు బహిరంగ సభ ప్రాంగణం అరుణారుణ వర్ణమైంది. బృందాకారత్ మహిళలతో కరచాలనం చేస్తూ సంఘీభావం తెలిపారు. గుడిసెలపై పోలీసులు జరిపిన పాశవిక నిర్బంధ దాడిలో గాయపడిన మహిళలు నరకోటి యాదమ్మ వడ్డారి రాజ్యలక్ష్మి, జిన్న నరసమ్మ, కాడబోయిన వెంకటమ్మ, కార్యకర్త మాలోత్ సురేష్ తో ప్రత్యేకంగా మాట్లాడారు.సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి వర్గం సుర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అల్వాల వీరయ్య, ఆకుల రాజు, ఆంగోతి వెంకన్న, కందునూరి శ్రీనివాస్, మండా రాజన్న, బొల్లం అశోక్, కుంట ఉపేందర్, భారతి, కందునూరి కవిత, దొడ్డెల రామ్మూర్తి పాల్గొన్నారు.

ఈ సభలో బస్సు యాత్ర సభ్యులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,సిఐటియు రాష్ట్ర రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, వృత్తిదారుల సంఘం కమిటీ రాష్ట్ర నాయకులు ఫైళ్ళ ఆశయ, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, పిఎస్ఎమ్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలకు...
బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభించిన జీ.నాగయ్య

పట్టాలిచ్చేంత వరకు పోరాటం





నవతెలంగాణ-మహబూబాబాద్

గుడిసె వాసులపై ప్రభుత్వ నిర్బంధం వెంటనే ఆపాలని... అక్రమ కేసులు ఎత్తివేయాలని... ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి... నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5.50 లక్షలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేధిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాతా ఆదివారం మహబూబాబాద్‌లో బస్సు జాత కన్వీనర్ ఎస్.వీరయ్య బస్సు జాత సందేశాన్ని ఇవ్వగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య జండా ఊపి బస్సు జాతను ప్రారంభించారు. ఈ బస్సు జాత ప్రారంభ సభకు సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్సుజాతా బృందం సభ్యులు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో మహిళల గుడిసెలపై బుల్డోజర్‌తో తొక్కిస్తుండగా బృందాకరత్ అడ్డుకొని వారికి భరోసాగా నిలిచారని అన్నారు. అంబేద్కర్ ప్రతి ఒక్కరికి భూమి మీద నివసించే వారికి కూడు, గూడు, ఉపాధి కల్పించాలని రాజ్యాంగంలో చట్టం చేసినప్పటికీ పాలకవర్గాలు పట్టించుకోవడం లేదన్నారు. అధికారంలోకి వస్తే పేదలకు డబ్బులు గృహాలు నిర్మించి ఇస్తారని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారణలో పేదలకు డబుల్ గృహాలు రాలేదని ఎదురుచూసిన పేదలకు నిరాశతో చేసేదిలేక ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని గుడిసెలు వేసుకోగా పోలీస్ రెవెన్యూ యంత్రాంగం భారీ బందోబస్తుతో వచ్చి మహిళలపై దాడులు అరెస్ట్ చేసి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు పాల్గొన్న ఫ్రెంచ్ విప్లవం స్వాతంత్ర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విజయం సాధించిందని గుడిసెల పోరాటం కూడా మహిళల అండతో విజయం సాధిస్తుందని అన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని వేల కోట్ల నిధులు ఇచ్చామని చెప్తున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో నలుగురు ఎంపీలు బిజెపి నుంచి ఉన్నారని ఒక కేంద్రమంత్రి కూడా ఉన్నారని, పీఎం ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణకు ఎన్ని గృహాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.బస్సు యాత్ర ప్రారంభ సభ ముగిసే 25 నాటికి తెలంగాణలో ఐదు లక్షల ఇండ్లు ఇస్తామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఇవ్వడానికి 125 గజాల స్థలం లేదని ప్రాలకవర్గాలు అంటున్నాయని, సీఎం కేసీఆర్ ప్రగతి భవనం వందల ఎకరాల్లో ఎంపీల గృహాలు, ఎమ్మెల్యేల గృహాలు, క్యాంప్ ఆఫీస్‌ల నిర్మాణానికి వందలాది ఎకరాలు ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గుడిసె వాసులు తమ గుడిసె ముందు మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేయాలని కోరారు.


తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్ మాట్లాడుతూ పేద గిరిజనన ప్రజలు తలదాచుకోవడానికి ఒక గుంట భూమి ఇవ్వడానికి చేతులు రావడం లేదా అని ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులు వారి బంధువులు బీనామీ పేర్లతో ప్రభుత్వ కబ్జా చేస్తున్నారని విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే పాలకవర్గాల నాయకులకు ఓట్లతో సమాధానం చెప్పాలని కోరారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ మాట్లాడుతూ మానుకోట చుట్టూ ప్రభుత్వం పట్టాలు ఇచ్చితే ఏర్పడిన కాలనీ ఒక్కటి కూడా లేదని మొత్తం ఎర్రజెండా వేసుకున్న గుడిసె లేనని అన్నారు. తెలంగాణలో 28 రకాల ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటాన్ని వెలికి తీసి పేదలకు పెంచాలని డిమాండ్ చేశారు. వృత్తిదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ్య మాట్లాడుతూ ప్రజా ప్రజల ఆదేశాల మేరకు పోలీస్ రెవెన్యూ అధికారులు బుల్డోజర్లతో పేదల గుడిసెలపై నిర్బంధం ప్రయోగిస్తున్నారని గుడిసె వాసులు ప్రతిఘటిస్తే నాడు దొరలకు పట్టిన గతే నేటి ప్రజాప్రతి నిధులకు పడుతుందని విమర్శించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రభుత్వం భూములు రియల్ ఎస్టేట్ మాఫియా చేతుల్లోకి ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రుల కబ్జాలోకి వెళ్లిపోయాయని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ఎక్కడ పేదల ప్రస్తావం లేదని ఎక్కడ పేదలకు ఇండ్ల ప్రస్తావనలేదని విమర్శించారు.

పిఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ ఆటపాటతో పాలకుల వైఫల్యాలను వివరించారు. ఈ బస్సు యాత్ర ప్రారంభోత్సవంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు సుర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, సమ్మెట రాజమౌళి, భానోత్ సీతారాం, నాయకులు ఆంగోతి వెంకన్న, కందునూరి శ్రీనివాస్, మండా రాజన్న, బొల్లం అశోక్, కుంట ఉపేందర్, కందునూరి కవిత, దుడ్డేల రామ్మూర్తి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీఓ హత్యకు పాల్పడిన ముఠా అరెస్టు

నవతెలంగాణ-వరంగల్

మూడు రోజుల క్రితం బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీఓ నల్లా రామకష్ణయ్య(70)ను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసిన సుఫారీ గ్యాంగ్‌కు చెందిన ఐదుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు నిందితులను బచ్చన్నపేట, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారనీ వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల నుండి పోలీసులు ఒక కారు, మూడు సెల్‌ఫోన్లు, రూ.15వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు గిరబోయిన అంజయ్య (55), గోపాల్ నగర్, బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లా, డోలకొండ శ్రీకాంత్(22), బచ్చన్నపేట, జనగామ జిల్లా శివరాత్రి బాషా, అలియాస్ భాస్కర్(27) బచ్చన్నపేట, జనగామ జిల్లాకు చెందిన వారుకాగా ప్రస్తుతం పరారీలో వున్న నిందితులు బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దండుగుల తిరుపతి, దండుగుల రాజులు వున్నారనీ ఆయన తెలిపారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ నిందితుల్లో ప్రధాన నిందితుడైన గురబోయిన అంజయ్యకు చెందిన భూములకు సంబంధించి కొద్ది రోజులుగా గోడవలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా సర్వే నెం 174 భూములకు సంబంధించి మృతుడు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేశారు. నల్లా రామకృష్ణ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే అక్కసుతో మృతుడు రామకృష్ణయ్యను హత్య చేసేందుకు అంజయ్య సిద్ధపడ్డాడు. ఇందుకోసం అంజయ్య, తిరుపతిలకు గతంలో పరిచయం వుండడంతో రామకృష్ణయ్యను అంతమొందిస్తే రూ.8 లక్షలు ఇస్తానని ప్రధాన నిందితుడు అంజయ్య మరో నిందితుడు తిరుపతితో ఒప్పందం చేసుకోవడంతో పాటు, అందుకు అంగీకరించిన తిరుపతి అంజయ్య నుండి రూ. 50వేలు అడ్వాన్సు తీసుకున్నారు. హత్య చేసేందుకు నిందితుడు తిరుపతి తన దగ్గరి బంధువులైన డోలకొండ శ్రీకాంత్, శివరాత్రి బాషా, ఆలియాస్ భాస్కర్, దండుగుల రాజు సహకారాన్ని తీసుకున్నాడు. ఈ హత్యలో భాగంగా ఈ నలుగురు నిందితులు ఈ నెల 15న ఒక కారును తీసుకొని సాయంత్రం 5.30 గంటలకు పోచన్నపేట గ్రామ శివారు ప్రాంతంలో బచ్చన్నపేట నుండి పోచన్న పేటకు వెళ్ళుతున్న మతుడు రామకృష్ణయ్యను నిందితులు నలుగురు బలవంతంగా కారులోకి ఎక్కించుకొని పోయి, సుమారు అదేరోజు సాయంత్రం 6.30 గంటలకు చిన్నరామన్చర్ల గ్రామ శివారు ప్రాంతంలో నిందితులు రామకృష్ణయ్యను కారు నుండి దింపి టవల్‌తో మృతుడి మెడను బిగించి ఊపిరి అడకుండా చేసి దారుణంగా హత్య చేశారు. హత్య అనంతరం నిందితులురామకష్ణయ్య మృతదేహాన్ని కారు డిక్కీలో పెట్టి ఓబూల్ కేశవాపూర్, పెద్దపహాడ్ మీదుగా చంపక్ హిల్స్ ప్రాంతంలోని క్వారీ నీటి గుంటలో మృతదేహాన్ని పడవేసి నిందితులు అక్కడి నుండి బచ్చన్నపేటకు చేరుకోని రామకృష్ణయ్యను హత్య చేసినట్లుగా ప్రధాన నిందితుడు అంజయ్యకు సమాచారం అందించి కారును అంజయ్య ఇంటి ముందు వుంచి నిందితులు. వెళ్ళిపోయారు. నిందితుడు గతంలో అక్టోబర్ మాసంలో సుభద్ర అనే మహిళను సుపారీ గ్యాంగ్‌కు రూ.2.5 లక్షలు సుపారితో హత్య చేయించాడు. పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించడం జరిగింది. ఇందులో ప్రధాన నిందితుడు అంజయ్యను పోలీసులు అరెస్టు చేయగా అంజయ్య ఇచ్చిన సమాచారం మేరకు మిగిలా ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ హత్య కేసును ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం, జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఫోర్స్ ఏసీపీ జితేందర్ రెడ్డి, నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, బచ్చన్నపేట ఎస్ఐ నవీన్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ దేవేందర్, శరత్‌తో పాటు టాస్క్‌ఫోర్స్ ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నది ఎవరు...?

పేదల భూముల కొరకు సలహా ఇచ్చినందుకు అధికార పార్టీ నాయకుల చేతుల్లో హత్య...
పోలీసుల కనుసైగల్లోనే హత్యలు, అధికార పార్టీ నాయకులను కాపాడేందుకు పోలీసుల అత్యుత్సాహం..
బచ్చన్నపేట చౌరస్తాలో 6 గంటలపాటు ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు...





నవతెలంగాణ-బచ్చన్నపేట

9 సంవత్సరాల నుండి జనగాం నియోజకవర్గంలో పోలీస్‌ల వ్యవహార శైలి అధికార పార్టీ నాయకుల అవినీతికి, దౌర్జన్యాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తు ప్రజల హక్కులను హరిస్తున్నారనడానికి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట మాజీ ఎంపీడీవో హత్యని నిదర్శనంగా చెప్పవచ్చు. నియోజకవర్గంలో హత్యల సంఖ్య పెరుగుతూ వస్తుంది. దీనికి జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వహించాల్సిన పూర్తి బాధ్యత ఉందని ఇక్కడి ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. నియోజకవర్గంలో రోజు ఎక్కడో ఒక దగ్గర అధికార పార్టీ నాయకుల ఆగడాలుకు అంతులేకుండా పోతుందని చెప్పవచ్చు. గ్రామాల్లో ఏం జరుగుతుంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన బాధితులకు పోలీస్ శాఖ ఎందుకు బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోతుందో నాయకుల సపోర్ట్ ఉండే పట్టికనే చిన్న చిన్న నాయకులు సైతం హత్యలు చేయడానికి కూడా వెనకాడతలేరని తెలుస్తుంది. గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు రెండు వర్గాల మధ్య గొడవలు భూ సమస్యలే ప్రధానంగా ఉన్నాయి. పోలీస్ స్టేషన్‌కు వెళితే బాధితులుకు ఎందుకు న్యాయం జరుగుతలేదని గ్రామాల్లో చర్చలుగా చర్చించుకుంటున్నారు. ఈ ఇద్దరు వ్యక్తులులో రెండు వర్గాలలో ఎవరో ఒకరి వెనుకాల అధికార పార్టీకి చెందిన గ్రామ స్థాయి నాయకులు ఉండడంతో ఈ గ్రామ స్థాయి నాయకుల అడుగు జాడల్లో నడిచే పెద్ద మనుషుల వ్యవస్థ మరియు తాగుబోతుల బ్యాచ్ ఒకటి ఉంటుంది. ఈ తాగుబోతుల బ్యాచ్ ఎవరిమీదనైన సునాయాసంగా భౌతిక దాడులు చేసి ఆ గ్రామంలో భయభ్రాంతులకు గురి చేస్తుంది. అవసరం అయితే చంపటానికి కుడా వెనకాడడం లేదు.ఈ గ్రామ స్థాయి ముఠా వెనుకాల మండల స్థాయి నాయకులు ఉంటున్నారు.వీరి వెనుకాల ఎమ్మెల్యే అనుచర వర్గం ఒకటి ఉంటుంది. దీనితో ఎమ్మెల్యేకు తెలువకుండా ఏ విషయము జరగదని ఇక్కడి ప్రజల భావన.ఈ మొత్తం వ్యవస్థకు పూర్తి స్థాయిలో సహకారం పోలీస్ వారు సీఐ, ఎస్ఐలు ఉంటారు.తప్పు చేసిన కింది స్థాయి ఉద్యోగులను కాపాడటానికి ఉన్నతధికారులు తప్పుడు పోలీస్ ఎస్ఐ, సీఐ లపై చర్యలు తీసుకోక పోవడంతో పోలీస్ శాఖలోని తప్పులను వారు కప్పి పుచ్చుకోవడం సహజంగా జరుగుతుందనే చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ప్రశ్నించడం తెలిసినవాడు చావుకు భయపడడు మొన్న చేర్యాల జెడ్పీటీసీ హత్య, నేడు రిటైర్డ్ ఎంపీడీవో రామకష్ణ హత్య. ఈ రెండు కుడా భ్రష్టు పట్టిన జనగాం రాజకీయలు మరియు పోలీస్‌ల నిర్లక్ష్యం వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకొవడానికి రాజకీయ నాయకులు ఇక్కడి పోలీస్ స్టేషన్ల జోక్యం చేసుకోవడం ఎందుకు రామకష్ణ ప్రజల తరుపున పోరాడే మంచి మనసున్న పోరాట యోధుడు మొన్ననే 174 సర్వే నెంబర్లో అధికార పార్టీ నాయకులకు అడ్డు వస్తున్నాడని హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మా నాన్న మిస్ అయిండని నాలుగు రోజుల కింద కంప్లైంట్ ఇస్తే ఇక్కడి పోలీసులు నిర్లక్ష్యం వల్ల అధికార పార్టీ నాయకులను కాపాడడానికి సహాయ సహకారాలు అందివ్వడంతో పాటు అదే రోజు హత్య జరిగిందని పోలీసులకు తెలిసినప్పటికీ గాలింపులు చేస్తున్నామని మమ్ములను తప్పుదోవ పట్టించి హత్య చేసిన నాయకులను కాపాడే ప్రయత్నం చేశారన్నారు. చివరకు ఇట్ల విషయాన్ని సిపికి చెప్పడంతో టాస్క్ ఫోర్స్ సహాయంతో ఘటనా స్థలాన్ని గుర్తించారన్నారు. శనివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో గుర్తించిన ప్రాంతానికి కుటుంబ సభ్యులను పిలవకుండా జాప్యం చేసి ఉన్న ఆధారాలను కూడా దొరకకుండా ఇక్కడి పోలీసులు ప్రయత్నం చేశారని కుట్ర పన్నిన రౌడీ బీఆర్ఎస్ నాయకులను, నిర్లక్ష్యం చేసిన పోలీసులను అందరిని చట్టప్రకారం శిక్షించాలని రిటైర్డ్ఎంపీడీవో కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులను వేడుకున్నారు.

అంత్యక్రియలు ప్రశాంతం...

మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకష్ణయ్య ను కిడ్నాప్ చేసి అదే రోజు హత్య చేసి జనగామ జిల్లా కేంద్ర పరిసర ప్రాంత చంపకల్స్ క్వారీ కుంటలు పడవేసిన మతదేహాన్ని మూడు రోజుల తర్వాత గుర్తించిన పోలీసు యంత్రాంగం ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులకు అప్పజెప్పడంతో సాయంత్రం స్వగ్రామమైన పోచన్నపేట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

దశాబ్ది ఉత్సవాలలో మంచినీళ్ల పండగ

హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంచినీళ్ల పండగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లోనే మంచినీటి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికి మంచినీరు అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ పథకాన్ని రూపకల్పన చేసి 2015వ సంవత్సరంలో ఈ పథకాన్ని మొదలుపెట్టి అనతి కాలంలోనే పూర్తి చేయడం జరిగిందని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి శుద్ధి చేసిన జలాలను ప్రతిరోజు ఒక్క మనిషికి వంద లీటర్ల చొప్పున త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, తెలంగాణ మంచినీటి సరఫరా వ్యవస్థను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం 2022లో నిత్యం నీటి సరఫరా చేసే మొదటి రాష్ట్రంగా అవార్డును అందించిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నర్సంపేట నియోజకవర్గంలో 128 కోట్ల రూపాయలతో గ్రామీణ అర్బన్ ప్రాంతాలలో త్రాగునీటి కోసం చేపట్టిన అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలలో మిషన్ భగీరథ పనులను పూర్తి చేసుకోవడం జరిగిందని, నర్సంపేట మున్సిపాలిటీలో శాశ్వత మంచినీటి సమస్యను తీర్చడం కోసం మిషన్ భగీరథ పథకం ద్వారా కొత్తగా 27 లక్షల లీటర్ల సామర్థ్యం గల నాలుగు వాటర్ ట్యాంకులను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ఎంపీడీవో విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారం, ఎంపీటీసీ జన్ను జయరావు, భగీరథ నీటి సరఫరా అధికారులు, పంచాయితీ కార్యదర్శి, ధర్మేందర్, గుమ్మడి వేణు, వార్డు సభ్యులు, ఇతర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కార పోరు యాత్రను జయప్రదం చేయాలి

హనుమకొండలో 21న సాయంత్రం బహిరంగ సభ
ఎం.చుక్కయ్య ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ-ఐనవోలు

ప్రజా సమస్యల పరిష్కార పోరు యాత్ర చేయాలని, జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు సంఘం వ్యవసాయ కార్యదర్శి వత్తి సంఘాలు డివైఎఫ్ఐ, కేవీపీఎస్, సిఐటియు ఉమ్మడి సమావేశం కల్లుగీత, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర సుధాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చుక్కయ్య హాజరై మాట్లాడుతూ ఈనెల 18 నుండి 27 వరకు ప్రజాసంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టా లివ్వాలని, ప్రభుత్వ భూములు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, సమస్యల పరిష్కారానికి బస్సు యాత్ర జరుగుతుందన్నారు. ఈ బస్సు యాత్ర ఈనెల 21న సాయంత్రం హనుమకొండకు చేరుకుంటుందని ఈ సందర్భంగాహనుమకొండలో బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చుక్కయ్య పిలుపునిచ్చారు.అలాగే ప్రభుత్వాలు ప్రజలపై ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు పదివేల నష్టపరిహారం ఇస్తామన్న ప్రభుత్వం నేటికీ అందించలేదని, గొర్రెల మేకల పెంపకం దారులకు గొర్ల పంపిణీ చేస్తామని కాలయాపన చేస్తున్నారని, వీరికి గొర్లకు బదులు నగదు బదిలీ చేయాలని, వత్తిదారులందరికీ ప్రమాదవశాత్తు చనిపోయినా రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులవృత్తులకు ప్రకటించిన లక్ష రూపాయల లోనుకు కులము ఆదాయం సర్టిఫికెట్స్ రెవిన్యూ కార్యాలయంలో ఆలస్యం అవుతున్నందున దరఖాస్తు 21 వరకు కాకుండా జులై మొత్తం పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న సమస్యల పరిష్కారానికి ఎమ్మార్వో కార్యాలయంలో ధర్నా, జూలై 3న చలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మడిగే నాగరాజు, మేకరీ మోహన్ రావు, మండల నాయకులు దీకొండ ఉప్పలయ్య, శంకర్ రెడ్డి, రవీందర్, రాయపురం కొమరయ్య, పోచమ్మ సరోజన, కేవీపీఎస్ మండల కార్యదర్శి రాంకుమార్, వత్తిదారులు గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేరాలు, మండల కార్యదర్శి నల్ల బెట్ట చిన్నరాజు, కుమారస్వామి, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు.సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష

నవతెలంగాణ-వరంగల్

మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం(నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కోరారు.

గడ్డికి నిప్పు - తప్పిన భారీ ప్రమాదం



నవతెలంగాణ- మల్హర్ రావు

రైతులు యాసంగి పొలాలు కోసిన నేపథ్యంలో ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో భారీగా మంటలు చెలరేగి భారీ ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు పూర్తి కథనం ప్రకారం గ్రామం చివారులో ఉన్న వరి పొలాలు వరికోత మిషన్ ద్వారా కోసి ఎండుగడ్డిని కట్టలు కట్టకుండా పొలాల్లోనే వదిలేశారు.ఎండలు మండటంతో బాగా ఎండిన గడ్డికి రైతులు నిప్పు పెట్టారు. ప్రమాదవశాత్తు మంటలు ఎగిసిపడి పొలాల ప్రక్కనున్న ఇండ్లకు నిప్పు అంటుకునే ప్రమాదం జరుగుతున్నట్లుగా గమనించిన గ్రామస్తులు బిందెలు, బకెట్లతో నీరు తీసుకొచ్చి మంటలు ఆర్పారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే ఇండ్లకు నిప్పు అంటుకొని భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉండేదని పలువురు చెబుతున్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి : సీఐ రాంనర్సింహారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ మూడవ లైన్ లో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న ఆరు సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని సీసీ కెమెరాల ద్వారా నేరాలు జరగకుండా అరికట్టవచ్చన్నారు. భూపాలపల్లి పోలీసుల పిలుపుమేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు రానున్న రోజుల్లో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటుకు పట్టణ ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వప్న కుమారి, పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు ఉన్నారు.



స్నేహ బంధానికి మించిన బంధం లేదు

ప్రముఖ కవి డాక్టర్ జయరాజ్

నవతెలంగాణ-ఆత్మకూర్

చిన్ననాటి నుండి కలిసి మెలిసి చదువుకున్న స్నేహ బంధంతో ఒకరికి ఒకరు ఏ స్థాయిలో ఉన్న కష్ట సుఖాలలో పాలుపంచుకొని అండగా నిలిచే బంధమే స్నేహమని ప్రముఖ కవి డాక్టర్ జయరాజ్ అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండలం నీరుకుళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మేడ ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి జయరాజ్, అప్పటి ఎంఈఓ కొంగరి సారయ్య, ఉపాధ్యాయులు మనోహర్, ఐలయ్యలకు పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి వారి పాదాలకు పుష్పాభిషేకం చేసి పాదాభి వందనాలు చేశారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు తీసుకున్న పూర్వవిద్యార్థులు గురువులు నేర్పిన పాఠాలు వల్లనే నేడు ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యవసాయ రంగాలలో రాణిస్తున్నారని వారు మరోసారి గురువులకు నమస్కరించారు. మీ ఆశీస్సుల వల్లనే మా పిల్లలను ఉన్నత చదువులుచదివిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు అన్నారు. అనంతరం ప్రముఖ కవి జయరాజ్ మాట్లాడుతు బాల్యంలో కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులే ఒకరికి ఒకరు కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ భేద అభిప్రాయాలు మరిచి ఆనందంగా జీవిస్తున్నారని అన్నారు. తోటి మిత్రునికి కష్టం వచ్చిందంటే వారి కష్టాన్ని పంచుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటున్నారని ఈస్నేహ బంధం అన్ని బంధాలకంటే గొప్ప బంధం అని అయన కొనియడారు. ఈ బందాన్ని ఎవరైతే కొనసాగిస్తారా వారే ఎక్కువ కాలం ఆనందంగా జీవిస్తారన్నారు. మాజీ విద్యాశాఖ అధికారి కొంగరి సారయ్య మాట్లాడుతూ నాటి విద్యార్థులు గురువులకు భక్తి శ్రద్ధలతో నమస్కరించి మర్యాద పూర్వకంగా ఉండేవారు. నేడు కార్పొరేట్ విద్యాసంస్థలు పెరిగిపోయి గురువులంటే మర్యాద లేని వ్యవస్థగా మారిందన్నారు. గురువుల ఆశీస్సులు ఉంటేనే మీరు చేసే ప్రతి పనిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల రమేష్, కథాకట్ల రాము, రహీమ్ పాషా, దయ్యల భరత్, నాగరాజు, రమణా రెడ్డి,పెద్ది రాము, చిమ్మని నవీన్ కుమార్, కష్టం రాజు, సంజీవ, శ్రీలత, సుజాత, ధనలక్ష్మి, కవిత, తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలో బీజేపీ సీనియర్ కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం బిజెపి పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ శ్రీమాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పూర్వ శాసనసభ్యుడు మార్తినేని రామారావు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వాద సిద్ధాంతం కోసం అనేకమంది బిజెపి కార్యకర్తలు అమరులయ్యారని తెలిపారు. వారి స్ఫూర్తితో నేటి యువ నాయకులు అధికారం దిశగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా యువత బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శిక్షణా తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, దొంగరి మహేందర్, రంగు రాము గౌడ్, జిల్లా అధికార ప్రతినిధులు గడ్డం నరేందర్, చింత సజన్, మండల అధ్యకుడు వడ్లకొండ రవి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె అనీల్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రవణ్, వివిధ మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొమ్మరబోయిన కుమార్, కమ్మగాని శ్రీకాంత్, పులిగిల్ల ఉపేందర్, భాగాల నవీన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులతో, సమస్యలతో విద్యారంగం ప్రారంభమై అయిన పరిస్థితి నెలకొంద న్నారు. ప్రభుత్వ అధికారులు పాఠశాలలో సందర్శించకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే కనబడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. అనేక పాఠశాలలో శిథిలావస్థలలో ఉండడం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు అయోమయంలో ఉండడం చాలా బాధాకరమన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో, కేజీబీవీలలో ఖాళీగా ఉన్న లెక్చరల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అధ్యాపకులు లేకపోవడం వల్ల చదువుకు నోచుకోలేని పరిస్థితి విద్యార్థులలో ఉందన్నారు. దానితో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడంతో దాని ద్వారా ఇష్టానుసారంగా విద్యార్థుల నుండి దోచుకున్న పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలల్లో యూనిఫార్మ్, పుస్తకాల పేరిట అధికంగా డబ్బులు వసూలుచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి పాఠశాలలో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

వడదెబ్బతో గీత కార్మికుడి మృతి

నవతెలంగాణ-గణపురం

వడదెబ్బతో గీత కార్మికుడు మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన మార్కరాజు (38)గీత వృత్తిలో భాగంగా రోజు మాదిరిగా ఆదివారం తాడిచెట్టు ఎక్కడానికి వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన రాజు ఇంటి వరండాల్లో కూర్చుని నోరు ఎండిపోతోందని, ఆయాసం వస్తోందని భార్య సంధ్యకు చెప్పి ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో రాజును ప్రైవేట్ అంబులెన్స్‌లో ములుగు సివిల్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అప్పటికే రాజు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భర్త మృతి చెందడంతో భార్య సంధ్య కన్నీరుమున్నీరుగా విలపించింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వారసంత సాయంత్రం నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండడలం కాళేశ్వరంలో వచ్చే శనివారం వారసంత (మార్కెట్) సాయంత్రం వేళాల్లో 4 గం.నుండి 8 గంటల వరకు నిర్వహిం చుకోవాలని సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి, కార్యదర్శి సత్యనార యణలు సూచించారు. ఆదివారం ఒక ప్రకటన వారు పేర్కొన్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఈ సమయపాలన మార్పులు తెచ్చామని, కావున కాళేశ్వరం గ్రామ పరిసర ప్రజలు,చిరు వ్యాపారస్తులు గమనించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తోట రంజిత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కమలాపూర్ గ్రామానికి చెందిన తోట రంజిత్ నియమితులయ్యారు. శనివారం టీపీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు ఈ మేరకు తోట రంజిత్ ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తోట రంజిత్ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం గండ్ర సత్తన్న ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అహర్నిశలు పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికి తాగునీరు అందించిన అపార భగీరథుడు కేసీఆర్

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి తాగునీరును అందించిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని రిజర్వాయర్ వద్ద గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద మిషన్ భగీరథ డిపార్టుమెంట్ వారి సారధ్యంలో నిర్వహించిన మంచి నీళ్ల పండుగ దినోత్సవం కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌లతో కలిసి ముఖ్య అతిథిగాపాల్గొని కార్యక్రమాన్ని ఉద్యేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి సీఎం కేసీఆర్ 43000 కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 66 పట్టణాలకు , 24 వేల గ్రామాలకు , ఆవాసాలకు 2లక్షల కిలోమీటర్ల మేర పైపులైన్ ద్వారా స్వచ్ఛమైన సురక్షితమైన శుద్ధిచేసిన తాగునీరును సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ ఒక్కో ఇంటికి 100 లీటర్ల చొప్పున మొత్తం 54 లక్షల ఇళ్లకు సురక్షితమైన తాగునీరును మిషన్ భగీరథ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. కృష్ణ , గోదావరి నదులతో సహా 19 ప్రధాన జలాశయాల నుంచి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 50 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లకు నీటిని పంపిణీ చేసి రోజుకు నాలుగు దశల్లో సుమారు 4000 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసి 255 పంప్ హౌస్‌ల నుంచి 35422 ఓవర్ హెడ్ ట్యాంక్‌ల ద్వారా ఇంటింటికి నీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీ దయాకర్ మాట్లాడుతూ 2018 ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన శుద్ధిచేసిన తాగునీటిని అందించకపోతే రానున్న ఎన్నికల్లో నేను ఓటు అడగనని చెప్పి 2018 ఎన్నికలకు ముందే రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలోని ప్రతి మారుమూల పల్లెకు ప్రతి ఇంటికి నల్లాల ద్వారా శుద్ధిచేసిన స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే తరాల త్రాగునీటి అవసరాలను కూడా తీర్చే భారీ మౌలికసదుపాయాలు, అత్యాధునిక నీటి సరఫరా వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు సైతం సురక్షితమైన శుద్ధిచేసిన మంచినీటిని మిషన్ భగీరథ అందిస్తుందని తెలిపారు. ఈ పథకానికి పలు కేంద్ర అవార్డులతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎం.సుధీర్ కుమార్,స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మహిళలు, ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చేపట్టిన మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిండ్ల రాజు ఆధ్వర్యంలో కొందరు గ్రామస్తులు అడ్డుకున్నారు.గ్రామంలోని మంచినీటి వాటర్ ట్యాంక్ వద్ద అధికారులు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఉత్సవాలు జరుపుతున్న నేపథ్యంలో అక్కడికి చేరుకున్న గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండి.సుకుర్ తోపాటు మహిళలు మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అయిన దశాబ్దాల ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయని ఎన్నో కలలు కన్నాం. కానీ నేడు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని,అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. పెద్దాపూర్ లో ఉన్న మిషన్ భగీరథ నీళ్ళు ఒక బింద కన్నా ఎక్కువ రావడం లేదని ఆరోపించారు. వచ్చిన నీళ్లు కూడా .. చెత్తాచెదారంతో కూడుకొని ఉన్నాయని, ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూరు అరుణ భిక్షపతి, ఆకుల రాధ, చెప్యాల భాగ్యమ్మ, రజిత, వడ్లకొండ స్వర్ణ, సునీత, మూల శోభ, చెరుకు కుమాం, గట్టు మహేందర్, కిషోర్, కత్తి తిరుపతి, ముక్కెర రాజు, ఈర్ల చిరంజీవి, మూల రాజు, దురిసేటి చక్రి తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మార్క్సిజమే పరిష్కారం

సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

మానవ మనుగడకు మార్క్సిజమే పరిష్కారమని సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో రెండవ రోజు నిర్వహించిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ బుర్రి ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరై క్లాస్ బోధించారు. కామ్రేడ్ అబ్బాస్ సీపీఎం పార్టీ విశిష్టత గురించి క్లాస్ చెప్పారు .కామ్రేడ్ బుర్రి ప్రసాద్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, రాష్ట్ర పరిస్థితులు గురించి క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారులు శ్రామిక వర్గం అనే రెండు వర్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. శ్రామిక వర్గ సమస్యల పరిష్కా రానికి భౌగోళిక సమస్యల పరిష్కారానికి కార్ల మార్క్స్ రచించిన పెట్టుబడిదారీ గ్రంథమే సమాధానం చెబుతుందన్నారు. మానవ మనగడకు మార్క్సిజమే పరిష్కార మార్గమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా 12 కమ్యూనిస్టు దేశాలు విద్య, వైద్యం పరిశ్రమలు సేద్యం ఉద్యోగాలు, భూమి పంపకాలు, ఆర్థిక సమానత్వాలు తదితర సమస్యలన్నీ పరిష్కరించాయన్నారు. కరోనాకాలంలో కమ్యూనిస్టు దేశాలు మాత్రమే ప్రజల్ని ఆదుకోగలిగాయన్నారు మోడీ సర్కారు విధానాల వల్ల నిరుద్యోగం పెరిగిందన్నారు. వ్యవసాయం ప్రైవేటు వాళ్లకు ధారాదత్తం చేస్తుండు. ఉన్న పరిశ్రమల్ని మూసేస్తుండు కొత్త పరిశ్రమలు నెలకొల్పడం లేదన్నారు. నిరుద్యోగ సమస్య పెంచి పోషిస్తుంది కార్మిక చట్టాలను సవరిస్తుండు అధిక ధరలు పెంచారని ఆరోపించారు. మోడీ పాలన అంతం సీపీఎం పార్టీ పంతమని సీపీఎం పార్టీ అఖిలభారత మహాసభ నిర్ణయమే మోడీ సర్కార్‌ను గద్దె దించడం అని దానికోసం కార్యకర్తలంతా అహర్నిశలు కృషిచేసి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సీపీఎం పార్టీకి పోరాటాలు చేయటం కొత్త కాదని, స్వాతంత్ర పోరాటంలో లేనటువంటి ఆర్ఎస్ఎస్ బిజెపి డబ్బుల కట్టాలతో ప్రజలను సరుకుల్లా , బిజెపి విధానాల్ని ఎండగట్టాలని దానికి సీపీఎం పార్టీ గతంలో అనేక పోరాటాలు చేసిందని, తద్వారా ప్రజలందరినీ సమీకరించిన చరిత్ర సీపీఎం పార్టీదేనని ప్రజలే చరిత్ర నిర్మాతలని అన్నారు. తెలంగాణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని సాగించిన ఘనత సీపీఎం పార్టీదే. బిజెపి పార్టీ పెట్టుబడిదార వర్గ పార్టీ ఆదానీ అంబానీ టాటాలు, బిర్లాలు లాంటి బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే అటువంటి బిజెపి సర్కార్‌ను గద్దె దించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ ఈరోజు నుండి ఈనెల 27 వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్రలను జయప్రదం చేయాలని, ఈ బస్సు యాత్రలో ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రజాసంఘాలన్ని జిల్లాలో అన్ని మండల ఎమ్మార్వోలకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ నెల 20న భూపాలపల్లికి ప్రజాసంఘాల బస్సు యాత్ర వస్తుందని ఈ బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలకాలని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ రెండు రోజులపాటు జరిగిన క్లాసులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోలేము రాజేందర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్, జిల్లా నాయకులు కామ్రేడ్ గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, చింతల రజనీకాంత్, ప్రీతి, ఆతుకూరి శ్రీకాంత్, సూదుల శంకం లతో పాటు పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఏ.రమేష్, సంతోష్, రాజు, రాజేందర్, మల్లయ్య, లక్ష్మీ, వెంకటేష్ ,శ్రావణ్, రవికుమార్, కోమల, రజిత పాల్గొన్నారు.





దళిత బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సీపీయూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న పిలుపునిచ్చారు ఆదివారం జిల్లా కేంద్రం లో జరిగిన సీపీయూఎస్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు జాడి ఘట్టన్న అధ్యక్షత వహించగా దైద వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చని కెసిఆర్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చిందన్నారు. రైతు బంధు సన్న చిన్నకారు రైతులకు 5ఎకరాల వరకు మాత్రమే రైతు బంధు ఇవ్వాలి కానీ ఇందుకు విరుద్ధంగా వందలాది ఎకరాల భూస్వాములకు, పెట్టుబడి దారులకు, దొరలకు కబ్జాదారులకు, రైతుబంధు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ముమ్మాటికీ బడా పెట్టుబడి భూస్వాములకు కొమ్ము కాయడమే బీఆర్ఎస్ విధానమన్నారు. రైతులకు పూర్తిగా ఎరువులు ఉచితంగా ఇస్తామని ప్రగల్బాలు పలికిన కెసిఆర్ ఆఊసే ఎత్తడం లేదన్నారు. ఒక పక్క రైతులు పండించిన ధాన్యంకు గిట్టుబాటు ధరలేక కొనే వారు లేక మరో పక్క ప్రకతి విధ్వంసం వల్ల రైతులు తల్లడిల్లుతుంటే మరో పక్క నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద వర్గాల కు దళిత బహుజన వర్గాలకు విద్యా వైద్యం అందక అలమటిస్తుంటే మరోపక్క రాష్ట్రము లో ఆడబిడ్డలకు రక్షణ కరువై రోజుకో చోట అత్యాచారాలు అఘాత్యాలు పెరిగి పోతుంటే, వికలాంగులకు ఉద్యోగాలకు సమయానికి జీతాలు పెన్షన్స్ చెల్లించలేని స్థితిలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రంలో వేలాది ఎకరాల దళితుల అసైన్డ్ భూములను భూ ప్రక్షాళన పేరుతో కాజేసిన కేసీ ఆర్ ప్రభుత్వం సిగ్గు లేకుండా నేడు దాశాబ్ది ఉత్సవాల పేరుతో వందల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు జార్జ్ రెడ్డి వారసుడు పీడీఎస్‌యూ విద్యార్థి నాయకుడు దళిత బహుజన సిద్ధాంత కర్త సీపీయూఎస్ఐ పార్టీ నిర్మాత కారులైన కామ్రేడ్ మారోజు వీరన్న మొట్ట మొదట సూర్యాపేటలో తెలంగాణ డిక్లరేషన్ సభ ను వేలాది మందితో ఏర్పాటు చేసి పిడికిలి బిగించి దిక్కులు పిక్కటిల్లెలా జై తెలంగాణ అని నినదించిన నిజమైన తెలంగాణ ఉద్యమ కారుడు తెలంగాణ ముద్దుబిడ్డ కామ్రేడ్ మారోజు వీరన్న అన్నారు. వీరన్నతో పాటు బెల్ల లలిత, కాళోజి నారాయణ రావు, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ప్రొఫెసర్ జయశంకర్‌తో పాటు రాష్ట్ర అవతరణ కోసం అమరులైన శ్రీకాంతాచారి తో పాటు వందలాది మంది విద్యార్థి అమర వీరులను, కవులను, కళాకారులను విస్మరించి కెసిఆర్ నేడు ఒంటెద్దు పోకడతో కేవలం తమ కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ ఉద్యమద్రోహులను వెంట పెట్టుకుని దశాబ్ది ఉత్సవాలు జరుకొంటున్న కేసీఆర్‌కు వందల కోట్ల ప్రజా దానాన్ని వధా చేస్తున్నార న్నారు. తెలంగాణ సమాజం రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలఅన్నారు. మా వాడలోమా రాజ్యం కై దళిత బహుజన రాజ్యాధికారం కై పోరాడాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం దళిత బహుజన కూలీ రైతు సమాఖ్య ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా అధ్యక్షులుగా వారికోలు సమ్మన్న, కార్యదర్శిగా పిట్టల రాజమౌళి, ఉపాధ్యక్షులుగా అబ్బానీ బ్రహ్మ చారి, కార్యవర్గ సభ్యులుగా ధర్మారాపు యాకన్న, నర్సింగారావు, బుర్రి రవీందర్, కొలిశాల వెంకన్న, కోడెపాక రవి, గుడిపాటి అబ్బులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ ములుగు జయశంకర్ జిల్లా ల కార్యదర్శి వావిలాల లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు బాబన్న, సాంబయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటం

నవతెలంగాణ -మహాముత్తారం

ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటంచేయాలని, ఎస్సీ వర్గీకరణ కోసం ఊరు వాడ కదలాలని, గ్రామాలు దండోరా ఉద్యమ కేంద్రంగా మారాలి. ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని చంద్రగిరి అశోక్ మాదిగ తెలియ జేశారు. ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మహాముత్తారం మండల్ ఇంచార్జ్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం మహాముత్తారం మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలోని లింగాపూర్ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వావిళ్ళ రాజయ్య మాదిగను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారపాక లచ్చయ్య మా దిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పులియాల రాజు మాదిగ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్దఆదివారం భవాని సేన ఎస్ఐ 2ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధృవీకరణ లేని వాహనదారులకు జరినామా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూహెల్మెట్ పెట్టుకొని వాహనం నడపాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని వాహనదారులకు సూచించారు. ఆయన వెంట సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

నేడు హరితోత్సవం : ఎంపీడీవో రవీంద్రనాథ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా మహదేవపూర్ మండలంలోని 19వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు లక్ష్మీ బ్యారేజ్ మేడిగడ్డ వద్ద హరితోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలో మండల పరిషత్తు అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించే మొక్కలు నాటే కార్యక్రమం ఉన్నందున జిల్లా ప్రదేశిక నియోజకవర్గం సభ్యులు, మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, సమస్త సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు సకాలంలో ఈ కార్యక్రమానికి హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భగీరథ నీళ్లతో గ్రామంలో తాగునీటి కష్టాలు తీరినై

శ్రీపతిబాపుసర్పంచ్, మహాదేవపూర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు. ఆదివారం మిషన్ భగీరథ నీళ్ల పండుగ ఘనంగా నిర్వహించారు. ఒక పండుగలా వాటర్ ట్యాంక్ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. గ్రామంలో భగీరథ నీళ్ల పండుగ ర్యాలీ నిర్వహించారు.అనంతరం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో సిబ్బందికి భగీరథ సేవా పురస్కారాలు అందజేశారు. ప్రజల త్రాగునీటి కష్టాలు స్వయంగా చూసిన మన ముఖ్యమంత్రి కేసీఆర్, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే 1996లో సిద్దిపేట ప్రజల దాహార్తిని తీర్చడానికి పైపులైన్ల ద్వారా నీటిని మళ్లించి సురక్షితమైన త్రాగునీరు అందించాడని, అదే స్ఫూర్తితో యావత్తు దేశానికి ఆదర్శంగా అత్యాధునిక టెక్నాలజీతో తెలంగాణలో ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్న మానవతావాది కేసీఆర్ అని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.మహముత్తారం మండలం కోనంపేట గ్రామ వద్ద వాటర్ బెడ్ ద్వారా నీటిని శుద్ధి చేసి పైపులైన్ల ద్వారా సురక్షితంగా భగీరథ నల్లా నీరు ట్యాంక్‌ల ద్వారా ఇంటింటికి 100లీటర్ల నల్లా నీరు ప్రతి ఇంటికి అందేలా చూస్తున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా మూడు ట్యాంక్ లు, అనుసంధానంగా మరో మూడు ట్యాంక్‌లు, గ్రామంలో 23,690 మీటర్ల మేర పైపు లైన్లు 2,622 నల్లా కలెక్షన్ల ద్వారా భగీరథ నీటి సరఫరా జరుగుతుందని ఏఈ వినయ్ కుమార్ అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పర్శరామ్ భగీరథ నీటి స్వచ్ఛత ను ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ,ఎంపీపీ బి.రాణిబాయి, వ్యవసాయ సహకార సంఘం చెర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, వార్డు సభ్యులు పోతరామకష్ణ, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు స్వరాజ్య లక్ష్మీ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, సీనియర్ నాయకులు కారెంగుల బాపురావు, శీలం లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సూరారం గ్రామపంచాయతీలో సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామసభ నిర్వహించి సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, కార్యదర్శి అంజలి వార్డు మెంబర్లు, టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌కు రిజిష్టర్ చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ కొరకు రిజిష్టర్ చేసుకోవాలని మహాదేవపూర్ మండలంలో ఆదివారం పలు గ్రామాల్లోకి వెళ్లి 17-35 సంవత్సరాల యువకులకి, మహిళలకి వివరించి, ప్రతి ఒక్కరు పాల్గొనాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్, మహిళా అధ్యక్షురాలు బండెల సత్యమ్మ కాంగ్రెస్ నాయకులు బుర్రి శివరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల రాజేశ్, కాత్రేవుల నవీన్, పర్శవేని నగేష్ యాదవ్, చల్ల తిరుపతి, మల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు అవమానపర్చారు

తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ

నవతెలంగాణ-మల్హర్ రావు

తాడిచర్ల మానేరు వంతెన ప్రారంభానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు వంతెన ప్రారంభానికి వస్తున్న నేపథ్యంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందస్తుగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం తోపాటు గత కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు తనను ఆహ్వానించకుండా అవమానపరిచారని, ప్రోటోకాల్ విస్మరించారని మండల కేంద్రమైన తాడిచెర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రములో విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఒక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తనను ఆహ్వానించక పోవడం బాధాకరమన్నారు.మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒంటెద్దు పోకడతో పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారు. వీరి తీరుపై నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ దృష్టి సారించాలన్నారు. తాడిచర్లలో అనేక అభివృద్ధి పనులైన సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, ఎన్నో మెటల్ రోడ్లు వేసినట్లుగా తెలిపారు. గతంలో ఏ సర్పంచ్, పాలక వర్గం చేయని అభివృద్ధి పనులు తాను చేసినట్లుగా చెప్పారు. ఒక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అయిన తననే పక్కన పెట్టే ప్రయత్నాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు.త్వరలోనే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని చెప్పారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని భీమ్ నగర్ తండాకు చెందిన బానోతు యాకూబ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా రేగొండ మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1998-1999 పదవ తరగతి చదువుకున్న యాకూబ్ తోటి మిత్రులంతా కలిసి ఆదివారం మతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి యాకూబ్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఒదార్చారు. తమ స్నేహితుని కుటుంబానికి తమ వంతు సాయంగా రూ.13 వేల 5 వందల నగదును మృతిని భార్యకు అందించారు.ఈ కార్యక్రమంలో యాకూబ్ బాల్య మిత్రులు తోట అనూష, హైమావతి, సుమత, మాధవి, భూక్యా రాజు, గోపు రామ్ రెడ్డి, కట్ల అశోక్, మేకల తిరుపతి, మలహల్ రావు, భూక్యా వెంకటేష్, మేకల రాజేందర్, శీలం ఓంకార్, క్యాతం శేఖర్, రత్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు కాలం చెల్లింది : ఎస్సై సుధాకర్

నవతెలంగాణ-మహాముత్తారం

మావోయిస్టులకు కాలం చెల్లిందని స్థానిక ఎస్సై సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కనకనూర్ గ్రామంలో కార్డెన్స్ సెర్చ్ నిర్వహించి మావోయిస్టులకు గ్రామాలలో ప్రవేశం లేదని, ప్రస్తుతం ప్రజలకు ప్రభుత్వం నుండి అన్ని రకాల వసతులు లభిస్తున్నాయన్నారు. మావోయిస్టులకు కాలం చెల్లిందని, మావోయిస్టులకు ఎవరు సహకరించకూడదని తెలిపారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తిని సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాల ని కోరడం జరిగింది. అంతేకాకుండా ఎండలు విపరీతంగా ఉన్నందున వడదెబ్బ కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

బీసీల రుణాల గడువు పెంచాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు లక్షా రూపాయాల లోన్ ఇస్తున్న తరుణంలో ఈ ప్రాంతం లో ఉన్న బీసీ లకు కుల, ఆదాయ పత్రాలు లేక ఎబ్బందులు ఎదుర్కుంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడాల్సిన పరిస్థితులు ఎదుర్కుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీల రుణాలు ఇస్తామని ఈ నెల 20వ తేది చివరి వరకు రుణాల కోసం దరఖాస్తు లు చేసుకోవాలని సూచించింది. కానీ ఇక్కడ పరిస్థితులు కుల, ఆదాయ, ధ్రువ పత్రాలు అందక చాలా మంది దరఖాస్తులు చేసుకోలేక పోతున్నారని బీసీ మండల ఐక్యవేదిక కన్వీనర్ సముద్రాల తిరుపతి ఆరోపించారు. ఇప్పటికైనా బీసీలపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే దరఖాస్తు తేదీల గడువును పెంచాలని అదే విధంగా తహశీల్దార్ కార్యాలయంలో తొందరగా కుల ఆదాయ పత్రాలు త్వరగా ఇచ్చేట్లు చూడాల్సిన బాధ్యత అధికారులకు, ప్రభుత్వానికి ఎంతైనా ఉందని, అలా కానీ పక్షంలో. బీసీలకు కుల, ఆదాయ పత్రాలు లేకుండా. ఓ కమిటి ఎర్పాటు చేసి బీసీల కాలనీలకు వెళ్ళి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.

గోదావరి నదిలో పూజలు.. హారతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం నది హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శంగేరి శివ గంగ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పురుషోత్తమ భారతి మహాస్వామి వారు పాల్గొన్నారు. మ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లీ మమత, ఆలయ ధర్మకర్తలు కుంభం పద్మ, శ్యామ్ సుందర్, దేవడ గ్రామస్తులు భక్తులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో తాగునీటికి ఢోకా లేదు : సర్పంచ్ రామచంద్రయ్య శర్మ



నవతెలంగాణ-పెద్దవంగర

సీఎం కేసీఆర్ దూర దృష్టితో స్వరాష్ట్రంలో తాగునీటి సమస్యను పరిష్క రించారని, తద్వారా గ్రామాల్లో తాగునీటికి ఢోకా లేదని పెద్దవంగర సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 'తెలంగాణ మంచినీళ్ల పండుగ'ను ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, మంత్రి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ పాషా, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, పంచాయితీ కార్యదర్శి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి,వార్డుసభ్యులు చిలుక రజిత, ఏదునూరి సమ్మయ్య, రాయిపల్లి జయమ్మ, యూత్ నాయకులు కూతురు అనుదీప్, చిలుక సిద్దు, చిలుక మహేష్, చెరుకు ప్రవీణ్, దంతాలపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా ఇవ్వడంలో నాయకులు విఫలం

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకన్న

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కరికి దక్కలేదని కనీసం ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బర్లషెడ్లు, యువతకు కమిటీ హాల్ కూడా రాలేదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రామన్నగూడెం గ్రామంలో ఓటు అడిగి హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు రామన్నగూడెం ప్రతి ఒక్క లబ్ధిదారులకు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని అన్నారు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సొంత జాగాలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని త్వరలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుగా అజయ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్పూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు మండల కేంద్రంలోగ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ముత్యాల అజయ్‌ని నియమించిన మండల యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కిసరా దిలీప్‌రెడ్డి,సర్పంచ్ సాధం విజయ మనోహర్, ఎంపీటీసీ కేమిడి బిక్షపతి,ఎస్సీసెల్ గ్రామ ప్రెసిడెంట్ ఆనంద్ గ్రామ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి


టీపీసీసీ సభ్యురాలు ఇందిర



నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు బలహీన సామాజిక వర్గాల ప్రజలకు అభివృద్ధి చెందుతుందని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా అన్నారు. ఆదివారం మండలంలోని కుందారం గ్రామానికి చెందిన గంగసాని రాజేశ్వర్ రెడ్డి (ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ తెలంగాణ చాప్టర్ అధ్యక్షులు) వ్యవసాయ క్షేత్రంలో మైసమ్మ పండుగ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనాపూర్ ఇంఛార్జి సింగపురం ఇందిర పాల్గొని మాట్లాడారు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సైనికుల పనిచేసే ఇచ్చిన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రతి ఇంటికి 500 గ్యాస్ మొద్దు నిరుపేదలకు 5 లక్షల రూపాయలు అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, జిల్లా బీసీల అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా యూత్ అధ్యక్షులు శివరాజు, మండల అధ్యక్షులు శివకుమార్, సీనియర్ నాయకులు బిట్ల బాబు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రచ్చ సోమనాథ్, నియోజకవర్గ యూత్ కార్యనిర్వాహక అధ్యక్షులు అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద సదానందం గౌడ్, మండల ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మండల పరిధిలోని గ్రామాల సంబంధించిన అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన జ్యోతి రవి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కాగా ఇదే గ్రామానికి చెందిన బోనగిరి శ్రావణ్ కుమార్ ఈసీ మెంబర్‌గా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఈర్రి మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5న జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఎన్నికలు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జ్యోతి రవి ఎన్నిక కాగా ఈసీ మెంబర్గా బోనగిరి శ్రావణ్ కుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు. అనంతరం జ్యోతి రవి శ్రావణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నిరంతరం పోరాటాలు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల లో కూడా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇంటి స్థలాలు ప్రభుత్వం కల్పించాలని వారు కోరారు. తమ ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

200 కోట్లతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

అధ్యక్షులు పబ్బోజు యాకస్వామి, కార్యదర్శి కాసోజు సమ్మయ్య చారి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

200 కోట్ల రూపాయలతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం అధ్యక్షులు పబ్బోజు యాకస్వామి, కాసోజు సమ్మయ్య చారి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని స్థానిక బస్టాండులో ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో మానవుల మౌలిక వసతుల ఏర్పాటులో విశ్వబ్రాహ్మణుల పాత్ర చాలా కీలకమైంది అని వారు పేర్కొన్నారు. పూర్వకాలం నుండి నేటి వరకు కూడా వ్యవసాయంలో పనిముట్ల నిర్మాణంలోప్రధాన భూమిక పోషిస్తున్నామని అన్నారు. గృహ నిర్మాణం మొదలు ఇంట్లో కావలసిన మౌలిక వస్తువులన్నియు తయారుచేయుటలు విశ్వబ్రాహ్మణుల పాత్ర చాలా కీలకమైందని వారు పేర్కొన్నారు. వడ్రంగి, కమ్మరి, కంసరి, కౌంసాలి, శిల్పి మొదలగు కమ్యూనిటీల పేరుతో పిలవబడే వారందరినీ కలిపి విశ్వబ్రాహ్మణులని అంటారని అన్నారు.సమాజంలో మానవుల మౌలిక వస్తువుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్న మా సంఘమునకు తగిన ప్రాధాన్యత లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి మండలంలో 1200 కుటుంబాలతో 35000 ఓటింగ్ కలిగి ఉన్నామనివారు తెలిపారు. జిల్లా స్థాయిలో 200 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వృత్తిదారులందరికీ 50శాతం రాయితీపై రుణాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాంధారి సంపత్, గుడిపల్లి జిలేందర్, వీరాచారి, సల్లోజు వెంకటేశ్వర్లు,కొండోజు రాము, గాంధారి శ్రీనివాస చారి, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఒక వైపు సంబరాలు... మరోవైపు నీటి కష్టాలు...

నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం ఆదివారం మిషన్ భగీరథ ఉత్సవాలు ఒకవైపు జరుపుతుండగా మరొకవైపు నీటి కష్టాలు ప్రజలకు తప్పడం లేదు. ఇంటింటికి శుద్ధ జలం అందించాలన్న ప్రభుత్వ ఆశయం మండల కేంద్రంలో నీరు గారి పోతుంది. నెలల రోజుల తరబడి మిషన్ భగీరథ సరాపర కాక పోవడంతో మండల కేంద్రంలోని తొమ్మిదోవార్డులో నీటి కష్టాలు తప్పడం లేదు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల నుండి అధికారులు, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పైప్‌లైన్ మరమ్మతులు చేయక పోవడం పై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వార్డ్‌లో దాదాపు 50 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా ప్రతి ఇంటికి భగీరథ నీటిని సరాపరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ నీరు మా ఇళ్లలోకి చేరడం లేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి ప లుమార్లు విన్నవించుకున్న ఫలితం లేదని వార్డ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. అధికారులకు పదేపదే చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. త్రాగు నీటి కోసం ప్రధాన రహదారిపైన ఉన్న పైప్ దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. పసి పిల్లల తల్లులు, వృద్ధులు రోడ్ దాటుతున్న సమయంలో ప్రమాదాల భారిన పడితే తమకు దిక్కు ఎవరని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించడం లేదు : దామెర దేవయ్య, స్థానికులు

మా వార్డ్‌లో తాగునీటి సమస్యను పరిష్కారానికి అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా స్పందించడం లేదు. గత నెలల నుండి త్రాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్నాము.రోడ్ పైన ఉన్నపైప్ వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవడం కష్టంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించాలి.



సీపీఎస్‌ను రద్దు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



నవతెలంగాణ-జనగామ

ఉద్యోగ,ఉపాధ్యాయులకు శాపంగా పరిణమించిన సిపిఎస్‌ను రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా చావ రవి హాజరై మాట్లాడారు చాలా రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దు చేసేదిశగా వెళ్తున్నాయని,ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వంసిపిఎస్ మీద స్పష్టత ఇవ్వాలని, ఓపిఎస్‌ను అమలు చేస్తామని చెప్పడం ద్వారా మాత్రమే నమ్మకం కలుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య విషయంలో హెల్త్ కార్డ్స్ పనిచేసేలా చర్యలు తీసుకోవడానికి, అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలు రూపొందించాలనిడిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందే దీనిమీద స్పష్టతఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రప్రభుత్వం ఒకవైపు ధనిక రాష్ట్రం అనిచెబుతూనే జీతాలు సకాలంలో చెల్లించడానికి ఇబ్బందులు పెడుతుందని, వేతనాలు నెల మొదటి తేదీనే చెల్లించాలని,పెండింగులో ఉన్న బిల్లులన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సిపిఎస్ రద్దుతో పాటు, విద్యారంగంలో ప్రవేశపెట్టిన ఎన్ఈపిను రద్దుచేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24 వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కోశాధికారి సుధాకర్ జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, చిక్కుడు శ్రీనివాస్, ముషీర్ ఖాన్, శ్రీహరి, కృష్ణతో వివిధ మండలాల బాధ్యులు కృష్ణమూర్తి, కనకయ్య, వెంకటాద్రి, ఆగయ్య శ్రీనివాస్, నీలకంఠం, శ్రీనివాస్, కళావతి నర్సమ్మ, వరలక్ష్మీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర ప్రారంభ సభకు భారీగా తరలిన సీపీఎం శ్రేణులు



నవతెలంగాణ-గార్ల

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5.50 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న నిరుపేదల కు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో చేపడుతున్న బస్సు యాత్ర ప్రారంభ సభ మానుకోట పట్టణం లో నిర్వహించగా ఆదివారం మండలానికి చెందిన వివిధ గ్రామాల నుండి సిపిఎం శ్రేణులు ఆటోల ద్వారా భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా ప్రదర్శనను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామిలైన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే పట్టించుకొని ప్రభుత్వ అధికారులు పేదలపై జూలుం ప్రదర్శించడం దారుణం అని విమర్శించారు. గహా లక్ష్మీ పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మానుకోటలో జరిగిన ప్రారంభ సభకు గార్ల, పినిరెడ్డిగూడెం, బుద్దారం, ముల్కనూరు, సీతంపేట, నగరం, గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన సిపిఎం,ప్రజా సంఘాల శ్రేణులు ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి బయలుదేరారు. మహ-బాద్ సభకు తరలి వెళ్లిన వారిలో వివిధ ప్రజా సంఘాల జిల్లా, మండల కమిటీ నాయకులు కందునూరి కవితా, భూక్య హరినాయక్, యం.గిరిప్రసాద్, జి.రాజారావు, వి. వెంకటేశ్వర్లు,కె. ఈశ్వర్ లింగం, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, ఎ.వీరాస్వామి, ఎల్లయ్య నాగమణి, మౌలాన, శ్రీను, బాబు, డివైఎఫ్ఐ నాయకులు వి.కొండయ్య, వార్డు సభ్యురాలు బి.ఝాన్సీ, ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

మాలల అభివృద్ధి ప్రభుత్వానికి పట్టింపు లేదా..?

మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి యాకయ్య



నవతెలంగాణ-నెల్లికుదురు

మాలలను చిన్న చూపు చూస్తూ వారి అభివృద్ధికి ఈ ప్రభుత్వం పట్టింపు లేదా అని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి యాకయ్య అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బూర్గుల రజని కుమార్ అధ్యక్షతన్న సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు గ్రామంలో మాలలకు ఏ సంక్షేమ పథకంలో కూడా చోటు దాకాకుండా మాలలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మాలలు ముందుండి పోరాడిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చేసుకోవడానికి ఉపాధి నీళ్ల నిధులు నియమకాలు పేరుతో మాలలం ఏకతాటిపైకి వచ్చి అనేక ఉద్యమాలను పాల్గొని ఉద్యమాలను విజయవంతం చేసేందుకు మాలల పాత్ర ఎక్కువ ఉందన్నారు. ఆ రోజుల్లో మా మాలల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మాలలకు చేసింది ఏమీ లేదని మాలలను అనిచి వేస్తున్నారని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులు అధికారులు మా మాలలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని చెప్పారు. ప్రతి సంక్షేమ పథకంలో మాలలకు ప్రత్యేకంగా స్థానం కేటాయించి మా మాలలు అభివృద్ధికి దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ ఎస్సీ కార్పొరేషన్ నిధుల మాలల ప్రత్యేక స్థానం కేటాయించి తక్షణమే అంది ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కనీసం మహిళా సంఘాలను కూడా పక్కకు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉన్నటువంటి స్థానిక రాజకీయంగా అనుగదొక్కాలని చూస్తే సహించబోమని ఇది సిగ్గు చేటు అని తెలియజేస్తూ రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని మాలల సత్తా ఏందో తెలియజేస్తామని ఆయన ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు గ్రామం మాల మహానాడు అధ్యక్షులు బూర్గుల రజనీ కుమార్, జిల్లా నాయకులు పత్తి దర్గయ్య, మయ్య వెంకన్న, మాల కుల సంఘ పెద్దలు గార ఉప్పలయ్య, అద్దంకి యువసేన అధ్యక్షులు బాణాల సంజీవ, కాటమల్ల వెంకన్న, గార సమ్మయ్య, బింగి సోమయ్య, బింగి యాదగిరి, గుంటూరు సంజన్, గార వరుణ్, మయ్య సిద్దార్థ, ఇర్రి సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ గడ్డ... కాంగ్రెస్ అడ్డా...

కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గూగుల్ అశోక్

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాద్ నియోజకవర్గగడ్డ కాంగ్రెస్ అడ్డ అని ఈసారి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గోగుల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గంలో నియోజకవర్గం ఒకే వేదికపై తీసుకువచ్చి స్థానికుడికి టిక్కెట్ ఇచ్చి వారి గెలుపు గుర్రానికే పగ్గాలు ఇవ్వాలని దీనికోసం ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీ అభివృద్ధికి యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తామన్నారు.విద్యా వైద్యం కోసం ఉండటానికి గూడు కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేసిందని అన్నారు. అధికారంలో వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకో లేకుండా ఇష్టం వచ్చినట్లుగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కాలం గడుపుతుందన్నారు. ప్రజలకు మోసపరిత మాటలు చెప్పి ఓట్లు దన్నుకుంటున్నారని ఈసారి అలా కాకుండా ప్రజలందరూ చైతన్యం చెందారని కాంగ్రెస్ పార్టీకి పగ్గాలు కట్టేందుకు ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అందుకోసం కాంగ్రెస్ పార్టీ స్థానికుడికి టికెట్ కేటాయించి మహబూబాద్ నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు అధిష్టానం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, శ్రీనివాస్, భాస్కర్, వీరన్న, యాకన్న, శివ, ఉపేందర్, వీర, ప్రశాంత్, రాజేందర్, సుధాకర్, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీల యొక్క స్థితిగతులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు దసురు నాయక్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన దినోత్సవం జరిపి గిరిజనుల సంబరాలు చేయడం జరిగింది. నిజంగా గిరిజనులు సంతోషంగా ఉన్నారా మీరు ఏమి చేశారని సంబరాలు చేసినారు. కెసిఆర్ అధికారంలోనికి రాకముందు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని చెప్పి 9 సంవత్సరాలు అయిపోయి దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారు కానీ మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని మర్చిపోయారా, అదేవిధంగా అనేకమంది గిరిజనులు అటవీ భూములు సాగు చేసుకుంటా ఉంటే పట్టాలు ఇస్తానని చెప్పి ఈనాటికి ఇవ్వంది నిజం కాదా..? తండాలను గ్రామపంచాయతీలుగా చేసింది మేము అని గొప్పగా చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు తండాలు గ్రామపంచాయతీగా ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్న ఈనాటికి గ్రామపంచాయతీ బిల్డింగులు కూర్చునేందుకు కూర్చి కూడా లేనిది అధికార పార్టీ నాయకులకు కనిపించట్లేదా, అదేవిధంగా ఇదే జిల్లాలో 29 మంది గిరిజన రైతులు మిర్చి పంట వేసి దిగుబడి రాక వైరస్ సోకి నష్టం జరిగి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంటే ఈ ప్రభుత్వంలో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులు అయి ఉండి ఎమ్మెల్యే ఎంపీ మంత్రి ఆ కుటుంబాలను ఈనాటి వరకు ఆదుకోకుండా కనీసం వారిని పరామర్శించలేనటువంటి దుస్థితి కానీ ఈనాడు మాత్రం గిరిజన దినోత్సవం పేర సంబరాలు చేయడం సిగ్గుచేటు. మా గిరిజనులకు గిరిజన బంధునుకూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ధరావత్ బాలు నాయక్ ఎంపీటీసీ ధనసరి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ ఖాన్, బోడ మాలు, సట్ల శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

లక్ష సాయం కోసం... అష్ట కష్టాలు...

సీపీఎం జిల్లా నాయకులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రభుత్వం ఇచ్చే లక్ష సాయం కోసం బీసీలు అష్టకష్టాలు పడుతున్నారని జిల్లా సిపిఎం సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూబీసీ కులవృత్తి కులాలకు లక్షరూపాయల ఆర్థిక సహాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నన్నారని, గడిచిన ఐదేండ్లనుండీ ప్రభుత్వ ఋణాల కోసం ఎదురుచూస్తున్న బీసీ నిరుద్యోగ యువతకు ఒక్క లోను కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల దరఖాస్తులను బుట్టదాఖలు చేసిన ప్రభుత్వం లక్ష సాయం పేరుతో కొత్త రాగం అందుకుందని ఎద్దేవా చేశారు. 119బీసీ కులాల్లో కేవలం 15కులాలకు మాత్రమే ఈస్కీము వర్తిస్తుందని ప్రకటించి మరోసారి బీసీ సమాజాన్ని నిట్ట నిలువునా చీల్చిందని ఆగ్రహం వెళ్లగక్కారు.8సంవత్సరాల నుండి ఊసే లేని బీసీలు ఓట్ల కోసం గుర్తొస్తున్నారని, లక్ష పేరుతో గతకొన్ని రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సర్టిఫికెట్ల జారీలో అధికారుల అలసత్వానికి అంతులేకుండా పోయిందని వాపోయారు. సర్వర్ డౌన్ పేరుతో కొన్ని రోజులు, సంబంధించిత అధికారులు లేరంటూ సామాన్యులకు మొండిచేయి చూపిస్తున్న అధికారులు అధికార ప్రజాప్రతినిధుల రిఫరెన్స్‌తో వచ్చిన దరఖాస్తులకు క్లియరెన్స్ ఇస్తున్నారనే సమాచారం వస్తోందన్నారు. మండుతున్న ఎండలకు నీడలేక, నీళ్ల లేక వడదెబ్బతో గేరొచ్చి అడ్డం పడుతున్న లబ్దిదారులబాధలు అధికారులకు పట్టడం లేదన్నారు. దరఖాస్తు ఫారాలు తీసుకోవడానికి కూడా సరైన కౌంటర్ ఏర్పాటు చెయ్యక పోవడంతో కార్యాలయ పునాదులపై నిలబడి కిటికీ చువ్వలు పట్టుకొని వ్రేలాడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈస్కీము చివరితేదీని పెంచడంతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరికీ లక్ష సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఇది కేవలం ఎన్నికల స్టంట్‌గానే భావించాల్సి వస్తుందని ఆయన అన్నారు..

పొంగిలేటి వెంటే నా ప్రయాణం : ప్రభాస్ నాయక్

డోర్నకల్ నియోజకవర్గంలో మారనున్న సమీకరణాలు

నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణలో మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వెంటే నా ప్రయాణమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో భారీ చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరనున్నాడనే విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించిన తర్వాత ఆయనకు రాష్ట్రంలోని మిగతా ప్రధాన పార్టీల నుంచి ఆహ్వానాలు లభించాయి. బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా చేయటమే తమ ఏకైక లక్ష్యమని తెలిపిన పొంగులేటి.. అందుకు ఏ పార్టీ అయితే సరైనదో దాంతోనే జట్టు కట్టేందుకు తనతో పాటు తనను నమ్ముకుని ఉన్న మిగతా ముఖ్య నాయకులు కూడా సిద్ధంగా ఉన్నారని ఇటీవల స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలపై తన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నెలాఖరులో ఖమ్మంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంతో బీఆర్ఎస్‌తోయుద్ధం ప్రకటిస్తానని ఇప్పటికే పొంగులేటి ఓ స్టేట్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు కూడా తాకనీయబోనని సవాల్ విసిరారు. అందరూ భాగంగా ఈనెల ఆఖరిలో డోర్నకల్ నియోజకవర్గంలోని తన అనుచరులతో భారీగా చేరికలు ఉంటాయని ప్రభాస్ నాయక్ తెలిపారు.

శ్రీ రామంజనేయ ధల్ సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

సనాతన సంప్రదాయాన్నిసంస్కృతి విలువలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని శ్రీరామంజనేయధల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో సంస్థ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూఐక్యంగా ఉంటేనే హిందువుల ధర్మ రక్షణ మనుగడ సాగిస్తుందని పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.సంస్థ వ్యవస్థాపకులు అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, నేషనల్ సలాదారులు పేర్ల ముత్తయ్య, కిన్నెర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తూర్పటి శ్రీనివాస్, కార్యదర్శి పేర్ల వీరాస్వామి, ఉప కార్యదర్శి పేర్ల శ్రీనాథ్, క్యాషియర్లు కిన్నెర వెంకటేష్, నిడిగొండ రంగ,ముఖ్య ప్రచరక్ తూర్పటి కోటేష్,మానుకోట జిల్లా అధ్యక్షులు తూర్పటి సతీష్, జిల్లా ఉపధ్యక్షుడు కిన్నెర కృష్ణ, జిల్లా కార్యదర్శి చార్ల మద్దయ్య, జిల్లా ఉప కార్యదర్శి కిన్నెర వెంకన్న, జిల్లా ముఖ్య ప్రచరక్ తూర్పటి కామరాజు, ఏక్సిక్యూటివ్ సభ్యులు తూర్పటి కృష్ణ, తూర్పటి గణేష్ కిన్నెర పాండు, సలహాదారులు కిన్నెర సుబ్రమణ్యం, పేర్ల పుల్లయ్య, అల్లం రాజేష్, తూర్పటి అంజయ్య, తూర్పటి ముత్తయ్య, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు భూతం సైదులు, ఉపాధ్యక్షులు తూర్పటి శైలేష్, డివిజన్ కార్యదర్శి తూర్పటి శంకర్,డివిజన్ ఉప కార్యదర్శి పేర్ల కుమార్, ముఖ్య ప్రచరక్ తూర్పటి నాగరాజు, సలహాదారులు తోట సుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యులు తూర్పటి విజయ్, తూర్పటి నాగేష్,తూర్పటి విజయ్, కిన్నెర శ్రీనివాస్,అల్లం అంజయ్య పస్తం జంప, తూర్పటి సారయ్య, పస్తం శ్రీనివాస్, కిన్నెర కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బేడ(బుడగ)జంగం అల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ తూర్పటి పాండు, కిన్నెర శ్రీనివాస్, పేర్ల ముత్తయ్య, తూర్పటి వెంకటేశ్వర్లు, కిన్నెర గురువయ్య, గిత్త జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రజా సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు. ఆదివారం వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు పల్లపు శ్రీనివాస్ తండ్రి పల్లపు పిచ్చయ్య విగ్రహావిష్కరణకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. అనంతరం గ్రామానికి చెందిన ఈదురు రామచంద్రు వడదెబ్బతో ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబానికి ఆమె ఆర్థిక సహాయం అందించి, పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, దంతాలపల్లి రవి, బండారి వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, బొల్లు ఉషయ్య, కేశబోయిన సుభాష్, ఎస్కే సైదులు, భాస్కర్, ఎల్లయ్య, యాకయ్య, సంపత్, వెంకటనర్సు, వీరయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహులపేట మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా మంచి నీటి పండుగ కార్యక్రమంలో తెలంగాణ సంక్షేమ సంబురాలు నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంత రం స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ల ప్రతి ఒక్కరు తాగాలని ఆమె ప్రజలకు సూచించారు. బయట మినరల్ వాటర్ కంటే ఈ మిషన్ భగీర నీళ్ల తాగితే ఆరోగ్యంగా ఉంటారని ప్రజలకు వివరించారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చేసిన అభివృద్ధి పనులు కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసి ఘనత ఒక ఎమ్మెల్యే మండలాన్ని కూడా చాలా అభివృద్ధి పనులు చేశాడు.ఇలాంటి నాయకుడు మాకు దొరకడం చాలా అదృష్టం రాబోయే రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గంలో శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయకులు అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీవో సత్యనారాయణరెడ్డి. మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు రెడ్డి. ఏపీవో భూపాల్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు, లలిత, శ్రావణి, వెలుగు సిబ్బంది, ఉపాధి కూలీలు వార్డు సభ్యులు శివ, ఉపేందర్. కే.ఉమారాణి, అనుసూర్యతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణలోని ప్రతీ పల్లెకు త్రాగునీరు సరఫరా


జెడ్పీ చైర్మన్ బిందు నాయక్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెకు త్రాగునీరు సరఫరా అవుతుందని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని బాలాజీ పేట గ్రామంలో జరిగిన మంచి నీళ్ల పండుగ కార్యక్రమంలో ర్యాలీ, గ్రామ పంచాయతీలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు తెలంగాణలోని ప్రతి పల్లె త్రాగు నీటికి, పశు పక్ష్యాదులకు నీటికి అరిగోసలు పడ్డామని, మంచి నీటి బావులు, బోర్లు ఎండిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డామని, ఎక్కడికో దూరాన ఉన్న బావులు, చెరువులు, కుంటలకు వరుసలు కట్టి వంతుల వారీగా నీటిని తెచ్చుకున్నా సరిపోయేటివి కాదని అలాంటి పరిస్థితి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ఈ మంచి నీటి కష్టాలు తీరాలని మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ త్రాగు నీరు అందిస్తున్నారని పేర్కొన్నారు. స్థానికంగా ఈ గ్రామంలో ప్రకాష్‌నగర్‌కు నీటి సరఫరాలో కొంత అడ్డంకులు ఉన్నాయని వాటిని అధిగమించడానికి పైపు లైన్ అవసరమని దానికి రూ.5.00 లక్షలు మంజూరు చేస్తున్నానని, అలాగే గ్రామంలో అంగన్వాడి కేంద్రం భవనాన్ని మంజూరు చేయిస్తానని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించవచ్చని తను 24 గంటలు అందుబాటులో ఉంటానని అందరం కలసి సమస్యలను పరిష్కరించుకుందామని అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపిన సీఎం కేసిఆర్‌కు మనం అందరం అండదండలుగా ఉండి రాబోయే ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితిని గెలిపించి తిరిగి కేసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్, ఉప సర్పంచ్ తంగెళ్లపల్లి వీరభద్రం, మిషన్ భగీరథ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంపిడివో బి.వి చలపతి రావు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీజ, పంచాయితీ సెక్రటరీ, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూయన్‌కు సన్మానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

భువనగిరి యందు హెూటల్ దీప్తిలో జరుగుతున్న ఆదివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, తెలంగాణ స్టేట్ 3వ కాన్ఫరెన్స్‌కి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయన్, తెలంగాణ బార్ కౌన్సిల్ ఆఫ్ చైర్మన్ నరసింహా రెడ్డి, వారికి స్వాగతం పలికి శాలువాతో దీప్తి హెూటల్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు.



ఘనంగా మంచినీళ్ల పండుగ



నవతెలంగాణ-గూడూరు

ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం ఆదివారం చేపట్టిన మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొని గ్రామాలలోని మిషన్ భగీరథ ట్యాంకుల వద్ద ఘనంగా నిర్వహించారు. గూడూరు పంచాయతీ కార్యక్రమంలో ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణిలు పాల్గొన్నారు.

గంగమ్మ గుడికి విరాళం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని రవిరాల గ్రామంలో యాదవ్వుల ఆరాధ్య దైవమైన తల్లి గంగమ్మ గుడికి నెల్లికుదురు పి.ఏ.సి.ఎస్. రతిరం తండా గ్రామ డైరెక్టర్ గుగులోత్ బాలాజీ నాయక్ విరాళంగా 5116 రూపాయలు రావిరాల యాదవ సంఘానికి విరాళంగా అందించినట్లు ఆదివారం డైరెక్టర్ బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం నాయకులు అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. యాదవ సంఘం నాయకులు కలిసికట్టుగా ఉండి ఆ సంఘం సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని గంగమ్మ తల్లికి బాలాజీ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం పార్టీ అధ్యక్షులు కత్తుల కిష్ట, బండపల్లి కిష్ట, రేఖ, అశోక్, సాగర్, సతీష్, శ్రీనివాస్, మహేష్, రేవంత్, సంతోష్, భాస్కర్, వీరన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



బస్సు యాత్రను జయప్రదం చేయాలి

కరపత్రాలను ఆవిష్కరించిన ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ ప్రజా సంఘాల పోరాటాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీమాబాద్ ఉర్సు గుట్ట ఆర్ఎస్ భవన్ ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఇండ్ల నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు అందరికీ తక్షణమే కేటాయించాలని, తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేద పోరాట ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రను నిర్వహించబడుతుందని ఈ యాత్ర జూన్ 18 నుండి 27 వరకు కొనసాగుతుందన్నారు. ఈ బస్సు యాత్ర వరంగల్‌కు జూన్ 21న నాయుడు పెట్రోల్ పంపు ఆర్టీవో జంక్షన్ వద్ద బహిరంగ సభ ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని, గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు 58 ,59 జీవో ప్రకారంగా పట్టాలిస్తామని హామీ ఇచ్చారనీ ఇప్పటివరకు హామీ హామీలుగానే మిగిలాయన్నారు. అందుకోసమే వరంగల్ టౌన్ లో ఈ నెల 12 నుండి 18 వరకు 23 కార్పొరేషన్ డివిజన్లలో ప్రజలకు ఉన్న సమస్యల మీద ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం వల్ల అనేక సమస్యలు ప్రజలు సర్వే బందాలకు వారి బాధలను వెలిబుచ్చుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు పరచాలని లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీసులను ముట్టడిస్తామని రంగయ్య హెచ్చరించారు అదేవిధంగా ఈనెల 21న జరిగే బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, సీఐటియూ జిల్లా అధ్యక్షులు ఎం.సాగర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూర్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, పిఎస్ఎం జిల్లా కార్యదర్శి దుర్గయ్య, ఆవాజ్, నాయకులు ఎండి యాకుబ్ పాషా, రైతు సంఘం నాయకులు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రానికి చెందిన చిన్నాల అభిసారిక గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందగా ఆదివారం మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, పాలకుర్తి సర్కిల్ఇన్స్పెక్టర్ దేవనపల్లి విశ్వేశ్వర్‌లు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వేరు వేరుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో చెన్నూర్ జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, గజ్జి.సంతోష్ కుమార్, చిలువేరు గణేష్, వ్యాయామా ఉపాధ్యాయులు గుగ్గిళ్ల దేవేందర్ పాల్గొన్నారు.

భాదిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రం చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రస్తుత ఐదో వార్డు సభ్యుడు వీరస్వామి గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆయన భౌతిక గాయంపై పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అద్వర్యంలో ఆయన భౌతిక భాగంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఉంచి నివాళులర్పించారు అనంతరం ఆ కుటుంబానికి హార్దిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళల అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ అధ్యక్షులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు దర్శనం ప్రవీణ్ ప్రశాంత్ తండ్రి దర్శనం సోమయ్య మృతిచెందగా ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి మృతుని భౌతిక కాయానికి ఆదివారం పూల మాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన దర్శనం సోమయ్య ఆయన అనేక కార్యక్రమాల పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామానికి ఎంతో తోడ్పాటు అందజేశారన్నారు. ఆయన మృతి చాలా బాధాకరమని తెలిపారు. ఆ కుటుంబాన్ని అన్ని రంగాలు ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జేల్లా వెంకటేష్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, బండారి శ్రీనివాస్ రెడ్డి, మునిగంటి కుమార్, దాసరి ప్రకాష్, ఎడ్ల మహేష్, కరుపోతుల సుమన్ గౌడ్, బొల్లు లింగమూర్తి యాదవ్, జేల్ల ఉపెందేర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఆర్‌సీ ఈసీ సభ్యులుగా వాంకుడోతు గోపీనాథ్

నవతెలంగాణ-గూడూరు

జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులుగా గూడూరు మండల కేంద్రానికి చెందిన వాంకుడోత్ గోపీనాథ్ నియమిస్తూ జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సభ్యులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య నియామక పత్రం అందజేశారు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జిల్లా ఎన్నికల ఇంచార్జి రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది నూతన జిల్లా కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులుగా బానోత్ రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల కష్టయ్య

ఉపాధ్యక్షులుగా కృష్ణ భూక్య కరణం సిద్దు...

ప్రచార కార్యదర్శి విలాసకవి రజినీ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా సంస్థ బలోపేతం కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలన్నారు.జాతీయ మానవ హక్కుల కమిటీ ఏ పార్టీలకు, సంఘాలకు అనుబంధం కాదని నీతి అయోగ్ ద్వారా ఆమోదం పొందిన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అని స్పష్టం చేశారు. ఈ నియామక కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలాగంటి రాజు,, ఉమ్మడి జిల్లా కన్వీనర్ రమేష్, ములుగు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన జిల్లా కమిటీని అభినందించారు.

నిరుపేదలకు వరం.. సీఎం సహాయనిధి

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నిరుపేదలకు వరంగా సీఎం సహాయనిధి నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 174 మంది వ్యాధి బాదితులకు రూ.56లక్షల 80 వేల విలువచేసే చెక్కులను హనుమకొండ లోని వారి నివాసంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కన్నవాళ్ళు పొమ్మంటున్నారు.. వృద్ధురాలికి తిండి పెట్టని కుటుంబీకులు

న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయం

నవతెలంగాణ-శాయంపేట

నవ మాసాలు మోసి, అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసి, ఉన్న యావదాస్తిని పంచి ఇవ్వగా, వద్ధాప్యంలో అన్నం పెట్టాల్సిన కుటుంబీకులే ఇంట్లో చోటు లేదని పొమ్మంటున్నారు. తన కడుపుకు బుక్కెడు అన్నం పెట్టి, తలదాచుకోవడానికి నీడ కల్పించాలని వద్దురాలు పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు సాంబలక్ష్మి ప్రకారం మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన నరెడ్ల సాంబలక్ష్మి రామచంద్రు దంపతులకు ఇద్దరు కుమారులు లక్ష్మయ్య, శ్రీనివాస్, కుమార్తె లావణ్యలు కలరు. రామచంద్రుకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రామచంద్రు మరణంతో భూమిని నాలుగు భాగాలుగా విభజించారు. కుమార్తె లావణ్య వివాహం కోసం రెండు భాగాల భూమిని అమ్మి లావణ్య వివాహం జరిపించారు. కూతురు వివాహం అయినప్పటి నుండి చిన్న కుమారుడు శ్రీనివాస్ ఇంటి ముందు ఉన్న పెంకుటిల్లు లో సాంబలక్ష్మి నివసిస్తుంది. శ్రీనివాస్ గత 15 ఏళ్ల క్రితం మరణించాడు. సాంబలక్ష్మి వద్దురాలు కావడంతో వంట చేసుకునే పరిస్థితి లేక పెద్ద కొడుకు లక్ష్మయ్య, చిన్న కోడలు ఉమ భోజనం పెట్టాలని గ్రామ పెద్దల సమక్షంలో వేడుకోగా, పెద్ద కుమారుడు ఒప్పుకోకపోవడంతో చిన్న కోడలు వద్దే ఉంటుంది. ఇటీవల ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో తల దాచుకోవడానికి ఇంటి నిర్మాణం చేపట్టాలని సాంబలక్ష్మి పెద్ద కుమారుడు లక్ష్మయ్యను అడిగిన ఒప్పుకోలేదు. చిన్న కోడలు ఉమా కూడా పెద్ద కుమారుడు భోజనం పెడుతనే తాను కూడా పెడతానని తెలియజేసినట్లు తెలిపింది. ఇదే విషయమై గ్రామ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య దృష్టికి తీసుకెళ్లగా, జిపి సిబ్బందితో కబురు పంపిన వారు పంచాయతీకి రాకపోవడంతో, వృద్దురాలు తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, కుమారుడు, కోడలు పై ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.



మంచినీళ్ల పండుగ ర్యాలీ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పత్తిపాక గ్రామంలో స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, ఉప సర్పంచ్ పోతుగంటి సరోజన, మల్లయ్య, వార్డు సభ్యులు రాజు, అయిలయ్య, యూత్ అధ్యక్షులు పెండేల కిరణ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాలకు ఆరు స్థానాలు కేటాయించాలి

ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం

నవతెలంగాణ-హస్నకొండ

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత వెనుకబడ్డ దళిత ఉప కులాలకు ఆరు స్థానాలు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం డిమాండ్ చేశారు. వరంగల్ ప్రెస్ క్లబ్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 22 లక్షల జనాభా కలిగి దళితులలో 34 శాతం ఉన్న 57 ఎస్సీ ఉప కులాలు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఈనాటికి రాజకీయ అధికారం పొందలేదని చట్టసభల్లో మా గొంతు వినిపించే నాయకుడే లేరని వాపోయారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలలో ఎస్సీ ఉప కులాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని దళిత బంధులో కూడా అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాలకు రెండవ విడత దళిత బంధులో 40 శాతం కేటాయించాలని, కుల ధ్రువీకరణ పత్రాలు కాకుండా తహసిల్దార్ ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిదికొండ బుచ్చయ్య, గోసంగి రాయల లక్ష్మి నరసయ్య, చందు, మల్లెల సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్‌గా వసుంధర్

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్‌లు చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మండలంలోని కొత్తూరు ప్రభుత్వ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ మాలోత్ వసుంధర్‌నాయక్‌ను జిల్లా ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్ గా ఎంపిక చేసినట్లు ఆదివారం ఎంఈఓ నోముల రంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వసుంధర్‌నాయక్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం వసుంధర్ మాట్లాడుతూ పాఠశాలలో మన ఊరి మన బడి కార్యక్రమంలో భాగంగా ఒక కోటి 77 లక్షల రూపాయలతో నూతన తరగతి గదులు, డైనింగ్ హాల్, వాష్ రూములు, ప్రహరి గోడ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇవే కాకుండా కుర్చీలు, బెంచీలు, డిజిటల్ క్లాసుల కోసం ఎల్ఈడి టీవీ, కంప్యూటర్లు విద్యార్థుల కోసం సమకూర్చినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, గ్రామ సర్పంచ్ కందికట్ల స్వామికి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ దాతగా రాయపాటి వేణు

పాఠశాల అభివద్ధికి విరాళాలు అందజేసిన దాతల జాబితాలో పెర్కవేడు శివారు గుంటూరు పల్లికి చెందిన రాయపాటి వేణు కొత్తూరు ప్రభుత్వ పాఠశాలకు ఒక లక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేయడంతో జిల్లా ఉత్తమ దాతగా ఎంపికైనట్లు ఎంఈఓ నోముల రంగయ్య తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన వేణు విదేశాల్లో స్థిరపడినప్పటికీ విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మరువకుండా అధిక మొత్తంలో విరాళాలు అందజేస్తూ పాఠశాల అభివద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. వేణుకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు.

మిషన్ భగీరథ దేశంలోనే ఓ గొప్ప ప్రాజెక్టు

మంచినీళ్ల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-దామెర

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండుగ దినోత్సవ సందర్భంగా దామెర మండలం సింగరాజు పల్లి గ్రామ శివారులోని వాటర్ గ్రిడ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు స్వరాష్ట్రంలో మిషన్ భగీరథ తో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్నారన్నారు. వాటర్ గ్రిడ్ లో భాగంగా పరకాల నియోజకవర్గం లోని మొత్తం 164 ఆవాసాలకు, పరకాల మున్సిపాలిటీకి ఈ మిషన్ భగీరథ నీటిని అందజేస్తున్నామన్నారు. మహిళల నీటి కష్టాలను చూసిన సీఎం కేసీఆర్ ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రతి ఇంటికి తాగునీళ్లు అందిస్తున్నారు. నీటి కష్టాలను తీర్చిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, జెడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, పరకాల, ఆత్మకూర్, గీసుకొండ , నడి కూడ, మండలాల ఎంపీపీలు , జెడ్పిటిసిలు ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-పరకాల

సీఎం సహాయ నిధి నిరుపేద అనారోగ్య బాధితులకు గొప్ప వరమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు నివాస కార్యాలయంలో అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పరకాల, పరకాల మున్సిపాలిటీ, నడికూడ, ఆత్మకూర్, దామెర, గీసుకొండ,సంగెం మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు 174 మందికి 56 లక్షల 80 వేల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదల సంక్షేమ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. నిరుపేదలు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుటకు సీఎం సహాయ నిధి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, సర్పంచ్‌లు , కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ కడకంటికి కడసారి వీడ్కోలు

నవతెలంగాణ-దేవరుప్పుల

అనునిత్యం ఎర్రజెండా పక్షాన నిలిచిన పెద్దమడూరు గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) నాయకుడు కామ్రేడ్ కడకంటి నర్సయ్య శనివారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మృతదేహానికి పూలమాల వేసి ఎర్రజెండానుకప్పి ఘనంగా కడసారి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ నర్సయ్య గ్రామంలో అనేక సమస్యలపై పోరాటం చేశారని,వ్యక్తిగతంగా ఎన్ని సమస్యలకు గురి చేసిన ఎర్రజెండా విడవకుండా ఎర్రజెండా కప్పుకుని వెళ్లారని అన్నారు.నర్సయ్య కుటుంబానికి సిపిఐ(ఎం) పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పయ్యావుల బిక్షపతి,ఇంటి వెంకట్ రెడ్డి,గడ్డం యాదగిరి సానుభూతి పరులు పెద్దగోని వెంకన్న, బబ్బూరి సత్తయ్య,మానుపాటి సత్తయ్య, జోగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మంచినీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుంది : ఎంపీపీ రాణీ శ్రీకాంత్

నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి ఇంటికి మంచి నీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మంచి నీళ్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. డీఈ శ్వేత మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటిని రిజర్వాయర్ లో ఉన్న ఇంటెక్ వెల్ నుండి ప్రతి ఇంటి వద్దకు చేరే వరకు నాలుగు దశలలో ప్యూరిఫై ఏ విధంగా అవుతుందనే విషయమును చిన్నముగా వివరించారు. ఆర్వో వాటర్, మిషన్ భగీరథ వాటర్‌కి మధ్య గల తేడాలను వివరించారు. ఆర్ఓ వాటర్‌లో మనకు కావలసిన పోషక లవణాలను కోల్పోతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ నీరు సేవించడం వలన మనకు కావలసిన లవణాలు లభించడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, తాగునీటి కష్టాలను తీర్చేందుకు చేసిన మిషన్ భగీరథ నీటి సరఫరా వివరించారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో స్వరాష్ట్రంలో తీరిన తాగునీటిని గురించి తెలియజేసారు. దేశంలో 100 శాతం తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛ జలాలు అందుతున్న తీరును వివరించారు. భవిష్యత్తు తరాలకు నీటి సమస్యలు రాకూడదని పక్కా ప్రణాళికలు రచించారనీ, మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ శ్వేత, కెమిస్ట్రీ ల్యాబ్ మేడం దివ్య, ఎంపిఓ విమల, ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ రావు, సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ద్రోహి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల

ప్రజా ద్రోహి, అభివృద్ధి ద్రోహి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజల అభివద్ధి పేరుతో వేలకోట్లకు ఎమ్మెల్యే పదవీని అడ్డం పెట్టుకొని ప్రజలను ,అధికారులను మోసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 13న అర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా చల్లా ఇన్ఫ్రాస్ట్రక్చర్ వాహనాలతో అక్రమంగా దామర చెరువులో మట్టిని అభివృద్ధి పేరుతో తరలిస్తుండగా అడ్డుకోవడం తప్పా అని నిలదీశారు. మొరంను అక్రమంగా తరలించుటకు సంబంధిత శాఖ అధికారులు అనుమతి పత్రాన్ని ఈనెల 14, 15 తేదీల్లో ఇస్తే 13 రాత్రి నే ఎలా మట్టి తరలిస్తారని సమాధానం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు ఉందన్నారు .మట్టిని తరలిస్తుండగా స్థానిక ప్రజలు సమాచారం మేరకే మా పార్టీ నేతలు అడ్డుకొని పోలీస్ శాఖకు, సంబంధిత అధికారులకు తెలియజేయగా ఎలాంటి సమాచారం, అనుమతులు లేవన్నారు. 13న జిల్లా కలెక్టర్‌కు వాట్సప్ మెసేజ్ ద్వారా ఫిర్యాదు చేశామని, మరికొద్ది సేపటికి వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం తెలియజేసి మట్టి అక్రమంగా తరలించిన విషయాన్ని అడ్డుకోవాలని కోరామని చెప్పారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్న సంఘటనకు స్థాని క పోలీసులు చేరుకొని అక్రమ చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అనుమతులు లేకుండా ఉన్నాయని చెప్పి ప్రజాభివృద్ధికి ద్రోహం చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారన్నారు. ఒక ప్రజాప్రతినిధుడై ఉండి స్థానిక ఎమ్మెల్యేగా ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధికి పాటుపడ తానంటూ ప్రజాధనాన్ని దోచుకోవడమే ఎమ్మెల్యే ప్రధాన లక్ష్యమని అందుకు తన అనుచరులు ఇష్టం వచ్చినట్లుగా ప్రతిపక్ష నేతలపై మాట్లాడడం నీచమైన రాజకీయ వ్యవహారం అని అన్నారు. ఇప్పటికైనా ప్రజాభివృద్ధికి కట్టుబడి ఉంటే ఏ నాయకులైన ప్రజల అభివృద్ధికి సహకరిస్తారని లేనియెడల ప్రజల చేత తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్క భిక్షపతి, ఆర్పి జంతిలాల్, దుబాసి వెంకట స్వామి, నారా యణదాసు, తిరుపతి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అయిన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ గ్రామ వాస్తవ్యుడు నారగని రమేష్ స్వచ్ఛందంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న తన ఇంటిని తొలగించాడు, అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రామస్తులు సహకరించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నారగాని రమేష్ అలాగే రోడ్డు విస్తరణ పనులకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామస్తులకు నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో మన నూతన మండలాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక మాజీ ఉప సర్పంచ్ కోగీల సదానందం అగ్నేషల కుమార్తె నందిని ఎల్ఎల్‌బీ పూర్తి చేసుకొని హన్మకొండ జిల్లా న్యాయస్థానం నందు విధుల్లో చేరబోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని పెద్దకోడపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి ఆమెను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందినిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించాలన్నారు. పేదరికం చదువుకు అడ్డు కాదని నందిని నిరూపించిందన్నారు. ఆడపిల్లలు ఇంటికి భారం కాదని నిరూపించి, తల్లిదండ్రులకు ఆసరాగా, భవిష్యత్తు తరాలకు బాసటగా నందిని నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోగీల అర్జున్, హర్షం రంజిత్, రమేష్, సంపత్, మహేందర్, భిక్షపతి పాల్గొన్నారు.

ఎంపీడీవో లక్ష్మీప్రసన్నకి ఘన స్వాగతం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల నూతన ఎంపీడీవోగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన రామడుగు లక్ష్మీప్రసన్న కి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, వేలేరు సర్పంచ్ మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్‌లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెను వేలేరు గ్రామపంచాయతీలో శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ విమల, కార్యదర్శి రవికుమార్, వార్డ్ సభ్యులు, మిషన్ భగీరథ ఆర్వో సుధ, అంగన్వాడీ టీచర్లు రమ, రాధా, కవిత ,ఆశ కార్యకర్తలు శాంత, మహిళా సంఘాల సీఏ విజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంచినీళ్ల దినోత్సవం

నవతెలంగాణ-దామెర

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దామెర మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో మంచినీళ్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు వచ్చినప్పటి నుండి గ్రామ మహిళలు నీటికి ఇబ్బంది లేకుండా గ్రామానికి సరిపడా నీటిని అందిస్తున్నామని తెలిపారు. శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీటిని గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి రఘుపతి రెడ్డి, గ్రామ కార్యదర్శి పద్మ, కారోబార్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీరు

ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ ఇంటింటికి శుద్ధమైన నీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టి, ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. గోదావరి జలాలను మళ్లించి, ఫిల్టర్ బెడ్ ద్వారా నీటిని శుద్ధి చేసి, ప్రతి గ్రామానికి భగీరథ నీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. వేసవిలో కూడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. మిషన్ భగీరథ డీఈ చంద్రు నాయక్ మాట్లాడుతూ గ్రామాలలోని బోరు వాటర్ లో టీడీఎస్ 488, ఫిల్టర్ వాటర్ లో 32 ఉంటుందన్నారు. మిషన్ భగీరథ నీటిలో టీడీఎస్ 180 ఉండడంతో ఈ నీటిని తాగే వారు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రతిరోజు నీటిని పరీక్షలు నిర్వహించాకే గ్రామాలకు త్రాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి నందం, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

18 ఏళ్ల పైబడిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఇండస్ట్రీస్ జీఈఎం హరిప్రసాద్

నవతెలంగాణ-శాయంపేట

18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని ఇండస్ట్రీస్ జీఎం, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్‌లు అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఓటర్ నమోదు కార్యక్రమంపై మహిళలతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్ జాబితాలో పేర్లు, చిరునామా మార్పిడిలకు, సవరణలకు ఫారం- 8 నింపి సరి చేసుకోవాలని సూచించారు. కొత్త ఓటర్ నమోదు కోసం ఫారం-6 నింపాలని, ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఓటరు యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కార్మికులలకు అవార్డుల ప్రధానం

నవతెలంగాణ-పలిమెల

రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా ఆదివారం పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలో మంచినీళ్ల పండుగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీతీయడం జరిగింది. తర్వాత మిషన్ భగీరథ సందేశాన్ని చదివి వినిపించడం జరిగింది. మిషన్ భగీరథ నాటి పరిస్థితులు నేటి పరిస్థితుల మీద మహిళ సంఘాలకు చెందిన మహిళలు మాట్లాడడం జరిగింది. వారిని షీల్డ్‌లతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ జవాబు పుష్పలత, ఎంపీటీసీ దందర కళ్యాణి ఎంపీడీవో ప్రకాష్‌రెడ్డి,ఏఈ ఆర్డ బ్ల్యూఎస్ సాయిరాం ఏపీవో సునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, దమ్మూర్ కార్యదర్శి మదన్ సర్పంచ్ మడె చుక్కమ్మా, స్కూల్ టీచర్ అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది మిషన్ భగీరథ లైన్‌మెన్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వంగపల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హన్మకొండ

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మలి దశ ఉద్యమ రథసారథి వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఆదివారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందల రాజేష్ ఖన్నా మాట్లాడుతూ వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి మోసం చేసిన బిజెపికి వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం కావచ్చు, గహలక్ష్మి పేరుతో ఖాళీల స్థలాల్లో ఇల్లు కట్టుకునే కలను సహకారం చేసుకునే అవకాశం కల్పించే గృహలక్ష్మి పథకం ద్వారా కావచ్చు వీటిలలో ఎస్సీ వర్గీకరణ జనాభా ధామాషా ప్రకారం కేటాయించాలని నియోజక వర్గానికి 5000 మందిని ఎంపిక చేసి పకడ్బందీగా అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, దేవరకొండ సదానందం సాతూరి కోమల, బొంకూరి భద్రయ్య చిలువేరు సుధాకర్ బొచ్చు మొగిలి, జిల్లా నాయకులు జన్ను సంజీవ్, గంగారపు సుమన్, మంద రాజశేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుర్తురు గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గుర్తురు గ్రామానికి చెందిన విస్సంపెల్లి రోహిత్, ఈదునూరి శ్రీకాంత్ లు బైక్ పై అన్నారం నుంచి వస్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడడంతో రోహిత్‌కు కాలు విరగగా, శ్రీకాంత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే వరంగల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఒకే వేదిక గా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, వివిధ వత్తులలో స్థిరపడి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు పొంది స్థిరపడిన విద్యార్థులు పాఠశాలను కలియ తిరుగుతూ తమ చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు బోధించిన గురువులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ మాచర్ల మంగమ్మ రవి, వావిలాల వేణుగోపాల ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ శంకరయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అన్న మహేందర్, కోగీల భిక్షపతి, ఏదుల మనోహర్, కోగిల చంద్రమౌళి, పైండ్ల శంకర్, బుస్స శ్రీనివాస్, ఎండి రఫీ, ఐలి సురేందర్, ముల్కనూరి చంద్రమౌళి, పైడ్ల లక్ష్మీపతి, రాజు శోభ రాణి పాల్గొన్నారు.

నీటి శుద్ధి కరణ కేంద్రాన్ని సందర్శించిన పలిమెల బృందం

నవతెలంగాణ-పలిమెల

ఘనపురం చెరువు వద్ద ఉన్న నీటి శుద్ధికరణ (డబ్ల్యుటీపీ)కేంద్రాన్ని పలిమేల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆదివారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచినీళ్ల పండుగ సందర్భంగా మిషన్ భగీరథ శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి హాజరై నీటి శుద్ధికరణ ప్లాంట్‌ను సందర్శించి ప్రజలకు ఇటువంటి నీరు సరఫరా చేస్తే ఆరోగ్యంతో ఉంటారని అవగాహన చేసుకోవడం జరిగింది. వెంట వచ్చిన బందంతో అక్కడ ఉన్న శుద్ధి ప్లాంట్లను అన్ని కలియతిరిగి ల్యాబ్‌లో టెస్టింగ్ చేసే తీరును పరిశీలించారు. మా పర్యటన రాబోయే వర్షాకాలంలో ప్రజలకు నాణ్యమైన మంచి నీటిని అందించడానికి దోహద పడనుందని ఆశాభావం వ్యక్తం చేశారులి నాడు త్రాగునీటికోసం ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి ఉండేదని ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ఆబాధ తప్పిందన్నారు. ఈకార్యక్రమంలో జవ్వాజి తిరుపతి, వార్డు సభ్యులు సూరిబాబు, పంకెన వార్డు సభ్యురాలు మేకల రాజక్క, సభ్యులు పాగె. సురేష్, దమ్మూర్ వెంకటేష్, మండలంలోని అన్ని గ్రామాల యువకులు, గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2005 -2006 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ఆవరణంలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అప్పటి ఉపాధ్యాయులు బండి రాజమౌళి, తాటికొండ దామోదర్, ఏనగల సంపత్ కుమార్, సిద్ధోజి రామబ్రహ్మంలు పాల్గొని మాట్లాడారు. ఈ పాఠశాలలో చదివి 18 ఏళ్లు అవుతున్న గత స్మృతులు గుర్తుంచుకొని పాఠశాలలో సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు.పూర్వ విద్యార్థులు కోలెపాక సురేష్, తూర్పాటి మల్లేష్, సామల నరేందర్, రాజశేఖర్, జీవన్, రాంబాబు, శ్రీనివాస్,సంధ్య, నిరోషా, శైలజ, సరిత, సోని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మండల అధ్యక్షుడు నిరుపటి అశోక్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ, అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి పసుల కుమార్ మాదిగ, రేణుకుంట్ల డేవిడ్ మాదిగ, బండారి రవి మాదిగ, రేణుకుంట్ల రవి మాదిగ, సిద్దు మాదిగ, బోడికల సమ్మయ్య, రేణుకుంట్ల శ్రవణ్, మంచినీళ్ల వైకుంఠం, నేరుపాటి అజయ్, రేణుకుంట్ల శ్రవణ్, గణేష్, ఒంటెరి ప్రేమాకుమార్, ఒంటెరి సందీప్, అరుణ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

ఐశ పట్టు.. హైలెస్సా

నవతెలంగాణ-మహాముత్తారం

ఐసా పట్టు హైలెస్సా పట్టిన పట్టు హైలెస్సా అంటూ నెట్టుతున్న సంఘటన మహా ముత్తారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఆదివారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందున్న 108 అంబులెన్స్‌కి అత్యవసరంకైఫోన్ రావడంతో స్టార్ట్ కాకపోవడంతా దీంతో డ్రైవరు అక్కడే ఉన్న కొంతమంది దూరవాసులను సంప్రదించారు. వెంటనే వారు స్పందించి ఇలా 15 నిమిషాలు ముందుకు వెనుకకు నెట్టారు. అయినా స్టార్ట్ కాకపోవడంతో వదిలేసి వెళ్లిపోయారు. ప్రభుత్వం అత్యవసరంలో నిరుపేదలకు చికిత్సకై దూర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తే అధికారుల నిర్లక్ష్యంతో మారుమూల మండలంలో జరుగుతున్న సంఘటనలు ఎన్నో దీనికి ఇదే నిదర్శనం.

కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-సంగెం

అధికారంలో ఉన్నప్పుడు సోయిలేని కాంగ్రెస్ మాయమాటలతో, తప్పుడు వాగ్దానాలతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ, సంగెం మండలాలతో పాటు గ్రేటర్ వరంగల్ కు చెందిన 66 మంది లబ్ధిదారులకు ఆదివారం హనుమకొండలోని ఆయన నివాసంలో 22,29,500/- రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఎల్వోసీ, సీఎం రిలీఫ్‌ఫండ్ అందిస్తూ అండగా ఉంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సంగెం జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, గీసుకొండ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పసునూరి సారంగపాణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంచినీళ్ల పండుగ

నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం తెలంగాణ మంచినీళ్ల పండుగను ఉడుతగూడెం లో సర్పంచ్ బరిగెల ఆరోగ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెరుగు కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.దీపిక, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఘనంగా మంచినీళ్ళ పండుగ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూరా మంచినీళ్ళ పండుగ కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం మంచి నీళ్ల దినోత్సవం సందర్భంగా పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మిషన్ భగీరథ మంచి నీటి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటి ఇంటికి సురక్షితమైన నీటిని పంపిణి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరధుడైన సీఎం కేసీఆర్‌కు మాలతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, మిషన్ భగీరథ ఏఈ విజయ్ ప్రకాష్, సూపర్ వైజర్ నిఖిల్, పంచాయతీ కార్యదర్శి రఘు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, వార్డు సభ్యులు బోట్ల గౌరమ్మ, బోట్ల పద్మ, అక్కల రేణుక, నాగుల బాబు, చిన్నపెల్లి కుమార్, యువ నాయకులు అజయ్, ప్రశాంత్, కళ్యాణ్, రామకష్ణ, రోహిత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వడ్లకొండలో సర్పంచ్ అమడ గాని రాజుయాదవ్, దౌలత్ నగర్‌లో కొల్లూరి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రమేష్ ఆధ్వర్యంలో మంచినీళ్ళ పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పంతులు నాయక్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ కవిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంచినీటి పండుగ

నవతెలంగాణ-ఖానాపురం

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మంచినీటి పండుగను మండలంలో ఘనంగా నిర్వహించారు. మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రపరచి, వాటర్ ట్యాంకులను సుందరంగా అలంకరించి ముగ్గులు వేయించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని కొనియాడారు. గతంలో మంచి నీటి సమస్యలు వలన మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే వారని ప్రస్తుతం మిషన్ భగీరథ పథకం ద్వారా మహిళలకు మంచినీరు కష్టాలు తీరాయని ఈ సందర్భంగా తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో పనిచేసే ముగ్గురికి మెమెంటో అందించి సత్కరించారు. అనంతరం మహబూబాద్ జిల్లాలోని మొహదీపురంలో ఉన్న వాటర్ ప్లాంట్‌ను మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు తరలి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఇంజనీర్ మౌనిక, ఎంపీడీవో సోమనవాని, ఎంపీటీసీ బొడ భారతి పూలు, సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్, భాష బోయిన ఐలయ్య, బుస రమఅశోక్, భూక్యా పద్మ వెంకన్న, సునీతరాజు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అన్నా... మీకు సలాం అన్నా

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ నుండి చిలకమ్మ నగర్ వెళ్ళు కొత్తగూడ మేయిన్ రోడ్డు గత కొద్ది కాలంగా గుంతల మయమై ప్రయాణికులు ఇబ్బంది పడడం చూసి స్పందించిన స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి, సిబ్బందితో కలిసి రోడ్డును పరిశీలించారు. అనంతరం అశోక్ నగర్‌లోని జెసిబి, ట్రాక్టర్‌ల సహకారంతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను మొరంతో పూడిపించారు. రానున్నది వర్షాకాలం కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని, రోడ్డుపై గుంతలు ప్రయాణికులకు ఏర్పడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని రోడ్డుపై ఏర్పడిన గుంతలలో మొరం పోపిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై చూపించిన మానవతా దృక్పథానికి ప్రయాణికులు, గ్రామాల ప్రజలు సలాం కొట్టి పోలీసులను అభినందించారు.

సర్వర్‌ను సన్మానించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మిషన్ భగీరథ పంపు హౌజ్ వద్ద జరిగిన దశాబ్ది ఉత్సవాల సమావేశంలో భాగంగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజ య్య, ఎమ్మెల్యే అరూరి రమేష్‌లు ఆదివారం పర్వతగిరి జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ ను శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దున్నపోతుకు వినతి పత్రం

నవతెలంగాణ-సంగెం

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో శనివారం కేటీఆర్ పాల్గొన్న సమావేశంలో సమస్యలపైన మంత్రులకు వినతి పత్రం ఇద్దామంటే మాకు ప్రవేశ అనుమతి ఇవ్వకుండా అడ్డుకున్నారని అందుకని దున్నపోతుకు వినతి పత్రం అందజేస్తున్నామని గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్య అన్నారు. ఆదివారం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ స్థూపం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి దున్నపోతుకు వినతి పత్రం సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఎంపీపీగా ఉన్న నన్ను అధికారిక కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించకుండా, అధికారులు ప్రైవేట్ కార్యక్రమం అని అందుకే మీకు అనుమతి లేదన్నారు. అలాంటి కార్యక్రమమే అయితే ప్రభుత్వ అధికారులు ఏ విధంగా పాల్గొంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు, మండలాల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, మాధవరెడ్డి, చింతలపల్లి సర్పంచ్ ఇండ్ల రవీందర్, నాయకులు సాయిలు ప్రభాకర్, రుద్రప్రసాద్, మెట్టుపల్లి రమేష్, అచ్చ నాగరాజు, ఇండ్ల శ్రీనివాస్, మడత కేశవులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-పర్వతగిరి

పరకాల ఇంచార్జీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాలమేరకు టెక్స్ టైల్ పార్కులో ఆదివారం కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్ రావు, గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య దున్నపోతుకు వినతి పత్రాన్ని అందచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్కులో స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించి, నివాస స్థలాలు ఏర్పాటుచేసి ఇస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా 22 కంపెనీలకు కేవలం నాలుగు కంపెనీలు మాత్రమే నిర్మాణాలు జరిగాయన్నారు. ఈకార్యక్రమంలో గీసుగొండ, సంగెం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాధవరెడ్డి, నాయకులు రుద్ర ప్రసాద్, సంతోష్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-రాయపర్తి

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని బాధ్యతగల ఓ ఉపాధ్యాయుడు వినూత్న రీతిలో చేపట్టిన బడి బాట కార్యక్రమం గ్రామస్తులను ఆలోచింపచేస్తుంది. రాయపర్తి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రావుల భాస్కర్ రావు ఆదివారం ద్విచక్రవాహనంపై గ్రామంలోని పురవీధుల్లో తిరుగుతూ మిని బైక్ లో తనదైన శైలిలో బాల బాలికలను బడిలో చేర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ పాఠశాల గొప్పతనము గూర్చి తెలియచేస్తూ ప్రచారం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2007 సంవత్సరంలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఆనాటి ప్రిన్సిపల్ మోరే మలహల్ హాజరై మాట్లాడుతూ ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని అందరు విద్యార్థులు కలవడం సంతోషకరమైన పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత, రాజశ్రీ, మల్లేష్ చంద్ర, సారంగపాణి, ఎం.సాంబయ్య, డాక్టర్. తిరుపతి, శ్రీనివాస్, డాక్టర్. కే.సత్యనారాయణ, ఎండి రఫీ, వీరేందర్, విజయ్ కుమార్, ర మా, పూర్వ విద్యార్థులు నాగమణి, రాణి, శాంభవి, సౌజన్య, రాధిక, శ్రీలత, సంధ్యారాణి, సంకీర్తన,శివ నరేష్, కన్నె రాజు, గొంగల్లా అశోక్, రామకృష్ణ, సతీష్, కమల్, కరుణాకర్, సందీప్, శంకర్, శ్రీనివాసు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూర్

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఆత్మకూర్ పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ, దామెర, గీసుగొండ, సంగెం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 174 మంది వ్యాధి బాధితులకు రూ.56లక్షల 80 వేల చెక్కులను హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ధర్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్మతాళ్ళ రవీందర్, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, జిల్లా నాయకులు కక్కెర్ల రాజు, సర్పంచులు మాదాసి రజిత రమేష్, మచ్చిక యాదగిరి, రంపిసా మనోహర్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ముల్క రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవికిగౌడ్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-కాజీపేట

హనుమకొండ నగరంలో ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి కార్పొరేషన్ చైర్మన్ రవి గౌడ్ వచ్చిన నేపథ్యంలో తెలంగాణ కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా ఆధ్వర్యంలో కాజీపేటలో చౌరస్తాలో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పల్లె రవి గౌడ్‌ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో కల్లు గీతా కార్మిక సంఘం నేతలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ రమణ, సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, రిటైర్డ్ ఆఫీస్ సూపరిండెంట్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, మెరుగు వీరస్వామి గౌడ్, ఉపాధ్యక్షుడు భిక్షపతి గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్చార్జ్, గోపా మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, గోపా జిల్లా కమిటీ మెంబర్ బత్తిని రాజేందర్ గౌడ్, సోమిడీ సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ పాల్గొన్నారు.

సమిష్టి కృషి వల్లే కేటీఆర్ పర్యటన విజయవంతం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, డివిజన్ నాయకుల, ప్రజల సమిష్టి కృషి వల్లనే కేటీఆర్ పర్యటన, బహిరంగ సభ విజయవంతం అయిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఓ సిటీ లోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టి చూసుకుంటుందన్నారు. నా మాటపై గౌరవంతో పిలవగానే 50వేలకు పై చిలుకు వచ్చి బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. కేటీఆర్ పర్యటనతో వరంగల్ కు మహర్దశ వచ్చిందన్నారు. బతుకమ్మ బోనాలు, వాయిద్యాలు డప్పు చప్పులతో పెద్ద ఎత్తున కేటీఆర్ కు స్వాగతం పలకడం బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం పట్ల కేటీఆర్ సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మహిళ నాయకురాళ్లు, ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు ఇన్‌ఛార్జ్‌లకు, ప్రజలకు ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తూర్పు నియోజకవర్గం పర్యటనలో భాగంగా రూ.618 కోట్లతో అభివద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసిన మంత్రి కేటీఆర్ కు రోజు మొత్తం సమయం కేటాయించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు ఎమ్మెల్యే నరేందర్ కతజ్ఞతలు తెలియజేశారు. ఈసమావేశంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జగదీష్ ఆశయాలను కొనసాగిద్దాం : జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-ములుగు

కుసుమ జగదీష్ ఆశయాలను కొనసాగించాలని ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. ఆదివారం ఎటునాగారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి అయనా లక్ష్యంగా ఉండేదని ప్రతి కార్యాచరణ జిల్లా అభివృద్ధి వైపు అడుగులు వేసే విధంగా ఉండేదని అన్నారు. తను కూడా జగదీష్ అన్న అడుగుజాడల్లో నడుస్తూ అన్న ఆశయ సాధన కోసం కృషి చేస్తూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతినిత్యం పరితపించే వ్యక్తి ఆయన అని ములుగు జిల్లా ప్రజల గుండెల్లో చిరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు దివంగత జగదీష్ గారని ఆయన దూరమవడం బిఆర్ఎస్ పార్టీకే తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ప్యాక్స్ చైర్మెన్ కూనూరి అశోక్ గౌడ్, మాదారి రామన్న, కందకట్ల శ్రీనివాస్, రామకృష్ణ, బిఆర్ఎస్ ఏటూరునాగారం కన్నాయిగూడెం నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు ఇవ్వాలి.

సిపిఎం పార్టీ డిమాండ్



నవతెలంగాణ-వాజేడు

మండలంలోని బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో జెజ్జరీ దామోదర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వాజేడు మండలంలో గడిచిన సంవత్సర కాలంలో అధికవర్షాలకుగోదావరి వరద ముంపులకు సర్వం కోల్పోయి నిరాశ్రాయులకు ప్రభుత్వం నుండి ప్రకటించిన పునరావాసం సహకారాలు అందలేదని, వెంటనే బాధిత కుటుంబాలకు అందజేయాలనీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, దబ్బకట్ల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు దావూద్, కొప్పుల రఘుపతి,రాజేష్, చిరంజీవి,చిన్న, రమాదేవి,మండల కమిటీ సభ్యులు దామోదర్, ప్రవీణ్, సంజీవ్, కృష్ణ బాబు, సౌమ్య పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రత్యామ్నాయ చర్యలు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మాత్రమే గిరిజనులకు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేయడమే కాకుండా పంచాయతీ భవనాలను కూడా మంజూరు చేసి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని మాజీ జడ్పీటిసి పంతులు నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్‌లు అన్నారు. మండలంలోని ఇస్లావత్ తండాలో మౌలిక సదుపాయాలు, బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నదన్నారు. ఇస్లావత్ తండా పంచాయతీలో స్థానిక సర్పంచ్ రమేష్ నాయక్ తన స్వంత భూమిలో 3 గుంటలు గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి గాను దానంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.25 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ భవనానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమేష్ నాయక్, పంచాయతీరాజ్ ఇంజనీర్ బానోత్ కవిత, పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, ఉపసర్పంచ్ పీరియానాయక్, వార్డు సభ్యులు రవీందర్, గ్రామపంచాయతీ సిబ్బంది, బంజారా నాయకులు పాల్గొన్నారు.

పైపు లైను వేయలేని గ్రామాలకు బోర్లతో త్రాగు నీరు

జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి త్రాగేందుకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ప్రతి గడపకు త్రాగు నీరు అందుతుందని జెడ్పీ చైర్పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండుగను పురస్కరించుకొని జిల్లాలోని ఏటూరు నాగారం మండలం రోహిర్ శుద్ధికరణ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికిజెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలలో మహిళలు ఎన్నో కిలోమీటర్‌ల నుండి నీరుతెస్తూ ఎన్నో యిబ్బందులు పడేవారని,ఈ రోజు ఏ మహిళకు ఆ దుస్థితి లేదని, అందుకు కారణం మన ప్రియతమ ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆమె అన్నారు. ప్రస్తుత రోజులలో పైపు లైను వేయలేని పరిస్థితి వున్న గ్రామాలలో ప్రత్యేక బోర్లు వేసి వాటి లోని నీటిని ట్యాంకర్లలలో నింపి మారుమూల గ్రామాల ప్రాంత ప్రజలకు త్రాగు నీరు అందిస్తున్నారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రానికి దూర ప్రాంతమైన రొహిర్‌లో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ అధికారులకు, జిల్లా యంత్రాంగానికి నా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కరంచంద్ గాంధీ, ఎంపిటిసి లక్ష్మినారాయణ, రొహిర్ సర్పంచ్ సమత, మిషన్ భగీరథ ఎస్ఈ నరేందర్ రెడ్డి, ఈఈ బ్రమ్మం బాబు, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ సుభాష్, డిసిఓ సర్దార్ సింగ్, డిపిఆర్ఓ రఫీక్, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న పంచాయతీరాజ్ బృందం

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క-సారలమ్మ వనదేవతలను పంచాయతీరాజ్ డైరెక్టర్ ఎం హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ విఎస్ఎన్వి.ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ పి రవీందర్, అడిషనల్ కమిషనర్ ప్రదీప్ శెట్టి, డిప్యూటీ కమిషనర్ వెస్లీ, డిప్యూటీ కమిషనర్ రామారావు, డీఎఫ్ఓ రాహుల్, సీఈవో ప్రసన్న రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య పంచాయతీ రాజ్ అధికారుల బందం ఆదివారం స్థానిక ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అధ్యక్షతన దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి పూజారులు, ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు శాలువాలు కప్పి అమ్మవారి ప్రసాదం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డైరెక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం మహాభాగ్యంగా ఉందన్నారు. వారి వెంట స్థానిక పంచాయతీరాజ్ అధికారులు ఎంపిఓ శ్రీధర్, మేడారం పంచాయతీ సెక్రెటరీ కొర్నెబెల్లి సతీష్, ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య తదితరులు ఉన్నారు.

మా దమ్ము చూపిస్తాం.. కాచుకో బిడ్డా..

కేటీఆర్‌కు కాంగ్రెస్ ఇనగాల హెచ్చరిక

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ సాధనలో ప్రాణాలు అర్పించిన అమరుల కుటుంబాలను అన్యాయం చేసి అందలం ఎక్కి అధికార దూరహకారంతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్‌కు తెలంగాణలో నూకలు చెల్లాయని దమ్ముంటే కాచుకో బిడ్డ మా తడాకా చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మాయ మాటలతో అధికారంలోకి వచ్చి ప్రభుత్వ భూములను, సిరిసంపదలను దోచుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయన్నారు. తెలంగాణ కోసం పదవులను త్యాగం చేసి పోరాటం చేసిన కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తున్న కేటీఆర్, కేసీఆర్‌లకు రాబోయే ఎన్నికలతో మీ అడ్రెస్స్ గల్లంతు అవుతుందన్నారు. ఇప్పటికే మీ అవినీతి, అక్రమాలను చూస్తున్న ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా మీ ప్రభుత్వాన్ని భూ స్థాపితం చేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పరి కరాల వాసు, ఓబీసీ జిల్లా చైర్మన్ చిమ్మని దేవరాజు, రవి, మత్స్యశాఖ చైర్మన్ బయ్యతిరుపతి, సొసైటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, మండల ప్రధాన కార్యదర్శి వెల్డె వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కి కౌంటర్ ఇచ్చిన కొండా మురళి

నవతెలంగాణ-మట్టేవాడ

కొండా దంపతులు పారిపోయిల్లు అంటున్న కేటీఆర్ మీ అయ్యే వరంగల్ లో బస్వరాజు సారయ్య ను ఓడించాలంటే కొండ సురేఖ నిలబడాలని తన వద్దకు వచ్చారన్న సంగతి మర్చిపోయావా అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఘాటుగా స్పందించారు. సంగెం మండలం మెగా టెక్స్‌టైల్ పార్కులో కొండా మురళిని ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆదివారం వరంగల్ జిల్లా రత్న హోటల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గట్టిగా కౌంటర్ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా మురళి గుండా అని అన్న కేటీఆర్‌కి ఆరోజు ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు గుర్తుకు రాలేదా అని, స్వయంగా కేసీఆర్ మీరు అయతేనె ఓడించగలరని పోటీకి పంపించాడనీ నాడు గుండా అనే సంగతి తెలియదా అని అన్నారు. మీసాలు ఉంటే నాల మెలేయాలి నువ్వు ఆడ మగ తెలియదు పెడుముతి బోడిలింగానివి నువ్వు కొండ దంపతుల గురించి మాట్లాడుతావా ఎద్దేవా చేశారు. నా పేరు కూడా పలకడానికి భయపడ్డా నువ్వు కొండా దంపతుల గురించి మాట్లాడుతావా బిడ్డ ఖబర్దార్ కొండా దంపతులు బీదల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేస్తారు. చావు కైనా వెనుకాడరు. కాళ్ళ మీద పడటోళ్ల తూర్పు ఎమ్మెల్యే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి వాళ్ళు అధికార పార్టీలో ఉన్నారు. ఆత్మాభిమానం కొండ దంపతులు సొంత మని ఎంత దూరమైనా వెళ్తారని సంగతి ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ గెలుపు ఖాయమని. అందుకే బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు.

జగదీష్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ములుగు

జెడ్పీ చైర్మన్ జగదీష్ కుటుంబాన్ని పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఆదివారం పరామర్శించారు. ములుగు మండలం లోని మల్లంపల్లి గ్రామములో ఇటీవల అకాల మరణం చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ చిత్రపటానికి పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్ మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్సుల్తానియా, పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ హనుమంత రావు, స్పెషల్ కమిషనర్ రూరల్ డెవలప్మెంట్ విఎస్ ఎన్వి ప్రసాద్, అడిష్నల్ స్పెషల్ కమిషనర్, పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్లు రవీందర్, రామారావు, వెస్లీలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి, లైబ్రరీ చైర్మన్ గోవింద్ నాయక, సీఈఓ ప్రసూనా రాణి, డిఆర్డిఓ నాగపద్మజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా టూరిజం అధికారి శివాజీ, తాహాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఇక్బాల్, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వంట కార్మికుల పరిస్థితి పట్టించుకోరా..?

మధ్యాహ్న భోజన వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగి జావా సరఫరా చేస్తామని ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమే మరి అది తయారు చేసే వంట కార్మికులను పట్టించుకోకపోవడం ఏమిటి అని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఆదివారం అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం బాగానే ఉంది వంట కార్మికులకు ఇప్పటికే 9 నెలల నుండి వంట బిల్లులు కోడిగుడ్ల బిల్లులు గౌరవ వేతనాలు పెండింగ్‌లోనే ఉన్న విషయాన్ని అనేక దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించకపోవడం అన్యాయం అన్నారు. దానితోపాటు అనేక పోరాటాల ఫలితంగా రెండు ఎనిమిది 2023 రోజు ముఖ్యమంత్రి వంట కార్మికులకు వెయ్యి రూపాయలు ఉన్న గౌరవ వేతనాన్ని రుపయలు 3,000కు పెంచుతున్నట్లు ప్రకటించడం జరిగినది కానీ ఇప్పటికి పెంచిన వేతనాలు అందలేదన్నారు. వంట కార్మికుల బకాయిలను వెంటనే అందించాలని ఆయన కోరారు.

జగదీష్ స్మారకార్థం 5000 బహుమానం ప్రకటన

నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి

ఓటమే గెలుపుకు పునాది అని,క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణం అని ములుగు జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.ఆదివారం తాడ్వాయి మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో బాగంగా నిర్వహించబడే వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రీడలలో దివంగత నేత జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జ్ఞాపకార్థం తాను మొదటి బహుమతి పొందిన టీమ్ సభ్యులకు 5000 రూపాయల బహుమానం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ రావు, ఎంపీపీ గొంధి వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పసర పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి వచ్చిన టీమ్ లకు ఆదివారం మండల కేంద్రంలో వాలీబాల్ క్రీడలు ప్రారంభించినట్లు ఎస్సై సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. క్రీడల ప్రారంభం సందర్భంగా ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు మాట్లాడుతూ మండలంలోని 18 పంచాయతీ లకు గాను 13 పంచాయతీల నుండి వాలీబాల్ జట్లు ఆడేందుకు వచ్చినట్లు తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించవచ్చని క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. సెమీఫైనల్ ఫైనల్ పోటీలు ఈనెల 20న పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లోనే నిర్వహిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి సర్పంచ్‌లు లావుడియా లక్ష్మి, సనప సమ్మయ్య, వాసం కన్నయ్య,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పీఈటిలు యాలం ఆదినారాయణ, దానసరి శ్రీనివాస్, ఈక మహేందర్ పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న రామ్ రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను రెడ్డి సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి బంధుమిత్రులతో ఆదివారం దర్శించుకుని ప్రత్యేక మొక్కలు చెల్లించారు. వీరికి సమ్మక్క పూజారి సిద్ధబోయిన స్వామి, పగిడిద్దరాజు పూజారి అర్రెం లచ్చు పటేల్ మిగతా పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లిస్తారు. ఎండోమెంట్ అధికారులు శాలువాలుకప్పి అమ్మవారి ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్‌రెడ్డి మాట్లాడుతూ వనదేవతలను దర్శించు కోవడం మహాభాగ్యంగా ఉందని అన్నారు. వారి వెంట బంధుమిత్రులు, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ - ములుగు

కన్నాయిగూడెం మండలంలోని సింగారం గ్రామంలో ఏటూరు, చింత గూడెం, సింగారం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యు లు చేర్కురు సత్యం, మడ్ప ముత్తయ్య,తిరుపతమ్మతో పాటు నాయకులు సాయిని సాంబశివరావు, దేపాక మల్లేష్, పల్ల రాజేందర్, భాస్కర్‌గడ్డం నారా మల్లయ్య, పుట్ట నవీన్,తోట వెంకటేష్,ఎస్కే సల్మాన్, లియకత్, నర్సక్క, సమ్మక్క, బుచ్చక్క,ముత్తమ్మతో పాటు సుమారు 100 మంది ఆదివారం కాంగ్రెస్ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కో ఆర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎటునాగారం ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, జెడ్పిటిసి నామకరం చందు గాంధీ,మండల ఇన్చార్జి జాడీ రాంబాబు, ఏటూరు ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్ కుమార్, సింగార ఉప్పు సర్పంచ్ గడ్డం నాగేష్,మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సునార్కాని రాంబాబు,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సాంబశివ, దుర్గం ప్రభాకర్, ఏటూరు సింగారం గ్రామ అధ్యక్షులు పల్ల లచ్చుబాబు, దేగల బాణయ్య పాల్గొన్నారు.

మున్నూరు కాపుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - ములుగు

మున్నూరు కాపుల సమస్యలు పరిష్కరించాలని నేడు అన్ని మండల కేంద్రాలలో వినతి పత్రాలు అందజేయాలని మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు,అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల న్యాయమైన హక్కుల సాధన కోసం మనం గత కొంతకాలంగా శాంతియుత మార్గంలో సామరస్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా మున్నూరు కాపు పెద్దలందరి సూచనలతో ఉద్యమ కార్యాచరణ రూపొందుతోందని, నేడు ఆయా కార్యాలయాల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను బహూకరించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ-ములుగు

ఆదివారం ఫాదర్స్‌డే సందర్భంగా నాన్న జ్ఞాపకార్థం సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ , ఫౌండేషన్ ఆధ్వర్యంలో తస్లీమా గ్రామానికి బాడీ ఫ్రీజర్ బాక్స్ వితరణ చేశారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ పుట్టిన ఊరి కోసం సేవ చేయడం అదృష్టమని, మా గ్రామం రుణం తీర్చుకోలేనిదని తస్లీమా అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి గ్రామస్థుల సమక్షంలో బా డీ ఫ్రీజర్ బాక్స్ గ్రామ పంచాయితీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హ ట్కర్ కల్పన రూప్ సింగ్,ఉప సర్పంచ్ వేములపల్లి అశోక్,ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ముంజాల భిక్షపతి,చింతనిప్పుల భిక్షపతి గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి,లక్ష్మారెడ్డి,స్వామి,కోటి,నిరంజన్ రెడ్డి,గ్రామస్థులు,సర్వర్ చారి టబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.